ప్రజాశక్తి

మంగళవారం 12 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

టిడిపి బంద్ ప్రశాంతం

అద్దంకి-నార్కెట్ పల్లి రహదారిపై బైటాయించిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

- కొనసాగిన నిర్బంధాలు...నిరసనలు
- స్వచ్ఛందంగా విద్యాసంస్థలు, వ్యాపారసంస్థలు మూత
- అద్దంకిలో ఎమ్మెల్యే గొట్టిపాటి నామ్ రహదారిపై బైటాయింపు
- ఒంగోలులో పోలీసుల వలయాన్ని ఛేదించుకుని ర్యాలీ చేపట్టిన దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

చంద్రబాబు అరెస్టు..రిమాండ్‌ను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ తలపెట్టిన బంద్ ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ప్రశాంతంగా జరిగింది. బంద్‌ను భగ్నం చేసేందుకు ప్రభుత్వం పోలీసులను ప్రయోగించింది. నేతలపై తీవ్ర నిర్బంధం పెట్టారు. ముఖ్యనేతలందరినీ ఇళ్ల నుంచి బయటకు రాకుండా చేశారు. గృహ నిర్బంధాల నుంచి కొందరు తప్పించుకుని బయటకు వచ్చారు. బంద్ స్వచ్ఛందంగానే సాగింది. పట్టణాల్లో వ్యాపార సంస్థలు మూత పడ్డాయి. పెద్దపెద్ద దుకాణాలను మూసేశారు. ఒంగోలు, చీరాల, మార్కాపురం పట్టణాల్లోని భారీ వ్యాపార కాంప్లెక్స్‌లు మూత పడ్డాయి. ఒంగోలులోని బాపూజీ మార్కెట్‌ను స్వచ్ఛందంగా మూసేశారు. కర్నూలు రోడ్డులోని పెద్ద పెద్ద మాల్స్ మూతపడ్డాయి. కనిగిరి, దర్శి, అద్దంకి, బాపట్ల తదితర పట్టణాల్లో బంద్ నిర్వహించారు. పర్చూరు నియోజకవర్గంలోనూ బంద్ సంపూర్ణంగా జరిగింది. కొండపి నియోజకవర్గంలోనూ బంద్ చేపట్టారు. బంద్ కారణంగా రాకపోకలు స్థంభించాయి. ఆర్‌టిసి బస్సులు పాక్షికంగా తిరిగాయి. ఒంగోలు బస్టాండులో ఉదయాన్నే టిడిపి కార్యకర్తలు బస్సులను . నిలిపేశారు. అనంతరం అక్కడకు ఎస్‌పి మల్లికగర్గ్‌తో పాటు భారీగా పోలీసులు చేరుకుని బస్సులను దగ్గరుండి బయటకు పంపించారు. బయట కొన్ని డిపోల్లోనూ పాక్షికంగానే నడిచాయి. ప్రైవేటు విద్యాసంస్థలన్నీ స్వచ్ఛందంగానే మూసేశారు. ఇక నిర్బంధం తీవ్రంగానే ఉంది. పోలీసులకుపై నుంచి వచ్చిన ఆదేశాలతో తెలుగుదేశం నేతలను కదలకుండా చేశారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పోలీసులు ఎన్ని నిర్బంధాలు పెట్టినా ఉదయాన్నే పట్టణానికి చేరుకున్నారు. కార్యకర్తలతో కలిసి అద్దంకి-నార్కెట్ పల్లి రహదారిపై బైటాయించారు. దీంతో పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు కార్యకర్తలు అక్కడకు ▶ 3లో

ఒంగోలులో ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

నాగులుప్పలపాడులో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

బంద్ కారణంగా మూతపడిన బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్

మొదటి రోజు వాడివేడిగా..

- నియోజకవర్గాల్లో పరిస్థితుల చిట్టావిప్పిన విజయసాయిరెడ్డి
- కొందరికి టిక్కెట్లపై ధీమా...
- కొందరికి నిరాశ
- కొండపి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులతోనూ సమావేశం

విజయసాయిరెడ్డితో ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

దక్షిణకోస్తా జిల్లాల వైసిపి కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి సోమవారం జిల్లా నేతలతో వాడివేడిగా భేటీలు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో గెలుపు గుర్రాలను తేల్చేందుకు ఆయన జిల్లాకు వచ్చారు. ఒక్కొక్కరితో ముఖ్యనేతలందరితోనూ భేటీలు జరిపారు. ఎవరితో ఏం మాట్లాడిందీ ఇంకొకరికి తెలియకుండా ఈ భేటీలు జరిగాయి. దీంతో అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది.ఎవరి పరిస్థితి ఏమిటనే దానిపై చర్చలు సాగుతున్నాయి. ఈ భేటీల్లో ఆయన నేతల భవిష్యత్ చిట్టాలను వారి ముందుంచారని వినికిడి. ఇప్పటికే ఐప్యాక్‌తోపాటు పార్టీలు వివిధ కోణాల్లో నిర్వహించిన సర్వేల ఆధారంగా వారికి ఓ క్లారిటీ ఇచ్చినట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది.ఎవరికి టిక్కెట్టు వస్తుంది? ఎవరికి రాదనేదీ ఈ భేటీల్లోనే తేటతెల్లమైనట్లు సమాచారం. నియోజకవర్గంలో మీరు పలానా విషయాల్లో వెనుకబడ్డారు?పార్టీ కార్యక్రమాలతోపాటు ప్రజలలో ఎలాంటి అభిప్రాయం ఉందనేదీ వారిముందుంచారని సమాచారం. గడప గడపకూ కార్యక్రమం చేపట్టిన అనంతరం గ్రామాల్లో ప్రజల్లోనూ, ద్వితీయశ్రేణి నేతల్లోనూ ఎమ్మెల్యేల పనితీరు ఎలా ఉందనేది ఇక్కడ ▶ 2లో



విజయసాయిరెడ్డితో మంత్రి ఆదిమూలపు సురేష్

పాదయాత్రలో సిపిఎం బృందం

'గుండ్లకమ్మ' చెంతనే.. తాగునీటికి చింత..

- గుక్కెడు నీటి కోసం ప్రజల ఇక్కట్లు
- శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
- గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలి
- సిపిఎం పాదయాత్రలో జివి.కొండారెడ్డి

మాట్లాడుతున్న జివి కొండారెడ్డి

ప్రజాశక్తి-పెద్దారవీడు

తాగునీటి వనరులు అందుబాటులో ఉండీ కూడా ... గ్రామాల్లోని ప్రజలు గుక్కెడు నీటి కోసం తిప్పలు పడాల్సిన దుస్థితి నెలకొందని, పాలకుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, పోరుబాట (పాదయాత్ర) బృంద నాయకుడు జివి.కొండారెడ్డి ఆరోపించారు. సిపిఎం పోరుబాట పాదయాత్ర మండల పరిధిలోని కంభంపాడుకు సోమవారం చేరింది. ఈ సందర్భంగా స్థానికులు ప్రజలు పాదయాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేసి సభలో కొండారెడ్డి మాట్లాడారు. కంభంపాడు గ్రామానికి గుండ్లకమ్మ నిది ఎంతో ▶ 2లో

మొదటిరోజు వాడివేడిగా..

(మొదటిపేజీ తరువాయి)

చర్చకు వచ్చినట్లు సమాచారం. ఎన్నికలనాటికి పనితీర్చు మార్చుకుని ముందుకు పోతేనే టిక్కెట్లు దక్కుతాయనే సంకేతాలు స్పష్టంగా ఇచ్చినట్లు విశ్వసనీయసమాచారం. ఇప్పటికే పార్టీలో అనేక సవాళ్లున్నాయి. నేతల మధ్య ఐక్యతతోపాటు సమన్వయం కూడా ఎండమావిగానే ఉంది. పార్టీ బాధ్యతల విషయంలో ఇటీవల బాలినేని తన అభిప్రాయాలను,అసంతృప్తిని నేరుగా బహిర్గతం చేశారు. ఇంకా చెప్పాలంటే ఆయన బావమరిది వైవీ పాత్రపైనే విమర్శలు చేశారు. వారిద్దరి మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటోంది. ఈ తరుణంలో పార్టీలోనే కొద్ది రోజులుగా అనిశ్చితి నెలకొంది. వీటిపై అధిష్టానం నుంచి పెద్దగా ఉన్న విజయసాయిరెడ్డి దృష్టి సారించి ఓ స్పష్టత ఇచ్చారా?లేదా?అనేదీ తేలాల్సి ఉంది. మొదట మంత్రి ఆదిమూలపు సురేష్‌తో భేటీ అయ్యారు. ఆయనకూ అక్కడ అసమ్మతులున్నాయి. అవి ఎవరివల్ల ఉత్పన్న మయ్యాయనేదీ మంత్రి ఈ భేటీలో విజయసాయిరెడ్డికి చెప్పినట్లు వినికిడి. తర్వాత ఎంపీ మాగుంట, బాలినేనితో కాసేపు చర్చ జరిపాక విడిగా ఎంపీ మాగుంటతోనూ భేటీ అయ్యారు. ఇక్కడ మాగుంట కూడా కేసులతోపాటు టిక్కెట్టుపైనా కొంత గందరగోళ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. మాజీ మంత్రి బాలినేని అన్ని విధాలా మాగుంటకు అండగా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో మాగుంటకే టిక్కెట్టు ఇవ్వాలని బాలినేని సూచించారని సమాచారం. వైవీ పాత్రపైనా ఇక్కడ చర్చకు వచ్చిందా?లేదా?అనేదీ చూడాల్సి ఉంది.ఈ చర్చలు గోప్యంగా ఉన్నందున బయట పార్టీవర్గాల్లో మాత్రం ఇప్పటి వరకూ ఉన్న పార్టీలో నెలకొన్న పరిస్థితుల ఆధారంగా ఈ తరహా చర్చలు జరిగి ఉంటాయని చెప్పుకుంటున్నారు. పార్టీ అధ్యక్షుడు జంకె టరెడ్డితోనూ భేటీ అయ్యారు. జిల్లాలో పార్టీ పరిస్థితి, ఇతర నియోజకవర్గాల్లో ఎలా ఉందనేదానిపై ఆయన్నుంచి ఆరా తీశారని సమాచారం. మార్కాపురం టిక్కెట్టు తనకు కేటాయించాలని జంకె కోరుతున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేలందరితోనూ భేటీలు జరిపారు. పశ్చిమాన ఓ నియోజకవర్గంలోని సిట్టింగు ఎమ్మెల్యేకు టిక్కెట్టుపై ధీమా కనిపించలేదంటున్నారు. వెనుకబడిన ప్రాంతానికి చెందిన ఓ ఎమ్మెల్యే పార్టీలో ఇతర నేతలతో సమన్వయం, కలుపుకునిపోయే విషయంలో సమన్వయలోపాలు ఆయనతో జరిగిన భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఎస్‌సి రిజర్వుడు నియోజకవర్గంగా ఉన్న ఓ ఎమ్మెల్యే భేటీలో పార్టీలో వర్గపోరుపై చర్చ సాగినట్లు తెలుస్తోంది.

పశ్చిమాన ఓ ఎమ్మెల్యేపై వచ్చిన అవినీతి ఆరోపణలు, భూభాగోతాలు చర్చలో వచ్చినట్లు సమాచారం. వీటిని సరిదిద్దుకోకుంటే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్టు ఇవ్వడం కష్టమని కూడా కొందరికి తేల్చిచెప్పినట్లు చెబుతున్నారు. ఇక ఎమ్మెల్యేలు ఇదే సమయంలో తమ నియోజకవర్గాల్లో ఇతర నేతలనుంచి వస్తోన్న ఇబ్బందులు, అసమ్మతులు, ఇతర సమస్యలను ఆయన వద్ద గోడుపెట్టుకున్నట్లు సమాచారం.పార్టీ నేతలే కొందరు తమకు ఆటంకాలు కలిగిస్తున్నారని, ద్వితీయశ్రేణి నేతలతో ఎదురవుతోన్న ఇబ్బందులు, వారికి తెరచాటు ఎవరి సహకారం ఉందనే విషయాలు కూడా విజయసాయిరెడ్డికి పలువురు వివరించినట్లు సమాచారం. జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి భేటీ అయ్యారు.ఈ సందర్భంగా దర్శి టిక్కెట్టు తమకు కేటాయించాలని కోరినట్లు సమాచారం. నేతలతో భేటీలు తర్వాత కొండపి నియోజకవర్గం ముఖ్యనేతలతోపాటు మండలస్థాయి ప్రజా ప్రతినిధులతోనూ బాలినేనితో కలిసి విజయసాయిరెడ్డి సమావేశం నిర్వహించారు. ఇది కూడా వాడివేడిగానే సాగింది. ఏదేమైనా మొదటి రోజు సమావేశం జరిగిన తీరు పార్టీలో ఎలాంటి పరిస్థితులున్నాయనేది విదితమైంది.

గుండ్లకమ్మ' చెంతనే.. తాగునీటి చింత..

(మొదటిపేజీ తరువాయి)

దూరంలో లేదన్నారు. ఎత్తిపోతల పథకం ద్వారా సముద్రంలో కలిసే నీటిలో కొంత భాగం నిల్వ చేసే అవకాశం ఉందన్నారు. అయినప్పటికీ పాలకులు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంలో విఫలమయ్యారని దుయ్య బట్టారు. నేటికీ గ్రామాల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తే గానీ ప్రజల దాహం తీరే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు తాగునీటి అంశాన్ని తీవ్రంగా పరిగణించా లన్నారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్య ఘోరంగా ఉందన్నారు. సిమెంట్ రోడ్లు నిర్మించా రని, మురుగు కాలువల సంగతి మరిచారన్నారు. దోమల ఉత్పత్తితో అనేక రకాల విష జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. పారిశుధ్యం మెరుగు పడితే సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. సచివాలయ వ్యవస్థలో అనేక మంది సిబ్బంది ఉన్నారని, పారిశుధ్యం గురించి ఎందుకు పట్టదని ప్రశ్నించారు. సర్పంచులు కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసు కోవాలన్నారు. సమస్యలపై ప్రజలు అర్జీలు అందజే శారు. పాదయాత్రలో వెల్లంపల్లి ఆంజనేయులు, కె.రమాదేవి, పి.కల్పన, బి.రఘురామ్, వి.బాల కోటయ్య, డికెఎం.రఫి, కె.మాల్యాద్రి, సిహెచ్. వినోద్‌కుమార్, టి.రంగారావు, వెంకటేశ్వర్లు, ఎం రమేష్, మాబు, హనుమయ్య, ఆదాం, రాజయ్య, వెంకటరావు, పి.గురవయ్య పాల్గొన్నారు. పాద యాత్ర ఏర్పాట్లను సిపిఎం మార్కాపురం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య, మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య పర్యవేక్షించారు.

CHANGE OF NAME

I, **B.L. VARA PRASADA RAO,** S/o. **BODDAPATI RAMA RAO** (Old Name), Resident of D.No.1-28, Gummalampadu (Vil), S.N.Padu (M.D), Prakasam District - 523001, Andhra Pradesh. I have changed my name from **B.L. VARA PRASADA RAO,** to **BODDAPATI LAKSHMI VARA PRASADA RAO** (New name), S/o. **BODDAPATI RAMA RAO**, Hence forth i will be known as **BODDAPATI LAKSHMI VARA PRASADA RAO** will be applicable for all purposes

ఆర్డర్ 21, రూల్ 22 సి.పి.సి నోటీసు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం.38/2020

ఇన్

ఓఎస్.నెం.347/2007

తాళ్ళ నాగమ్మ (పోతి) వారసులు తాళ్ళప్రసాదు వగైరాలు .... డిక్రీహోల్డర్లు

ఎదిరి

వల్లపురెడ్డి చిన్న రోశన్న (పోతి) వారసులు వల్లపరెడ్డి వెంకటలక్ష్మమ్మ వగైరాలు ....జడ్జిమెంట్ డెటార్స్

టు,

4వ జెడిఆర్

వల్లపురెడ్డి గోపాలు, తండ్రి లేట్ చిన్నరోశన్న, వయస్సు 51సం॥లు, హిందు, ప్రయివేటు ఉద్యోగం, ఆకవీడు గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అమలు అర్జీలో ఈ.పి. షెడ్యూల్ ఆస్తిని వేలం వేయు నిమిత్తం డి.హెచ్.ఆర్స్ అమలు అర్జీని దాఖలు చేసుకొనియున్నారు. సదరు అమలు అర్జీలో ఆర్డర్ 21, రూల్ 22 సి.పి.సి నోటీసు నిమిత్తము 20.09.2023వ తేదికి వాయిదా వున్నది. సదరు పిటిషన్‌లో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల 20.09.2023వ తేదిన ఉదయం 10:30 గం.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమునందు పిటిషన్‌ను విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు

తేది:11.09.2023 **శ్రీ ఎస్.వి.నాగేంద్రబాబు**

పిటిషనర్/వాది పరం అడ్వకేట్, గిద్దలూరు.

సెల్ నెం.9866802375

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్.నెం.254/2023

యన్.రామలక్ష్మమ్మ అలియాస్ నలభూల రామలక్ష్మమ్మ ....వాది

ఎదిరి

బోయపాటి ఆది గణపతి .... ప్రతివాది

టు,

బోయపాటి ఆది గణపతి, తండ్రి పెద్దరామయ్య యాచవరం గ్రామం, అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో దావా మొత్తం, దావా ఖర్చులు, వడ్డీ వగైరాలు రాగోరి వాది, ప్రతివాది పైన దావాను దాఖలు చేసి యున్నాడు. సదరు విషయమై ప్రతి వాదికి ఏమైన ఆక్షేపణలు ఉండిన యడల తేది:05.10.2023న ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని నీకు తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు

తేది:11.09.2023 **శ్రీ ఎస్.వి.నాగేంద్రబాబు**

శ్రీ ఉదయగిరి మల్లిఖార్జునరావు

వాదిపరం అడ్వకేట్లు, గిద్దలూరు.

సెల్ నెం.9866802375

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO : 462/2022

టప్పరి కోటేశ్వరరెడ్డి .. వాది

వర్సస్

గుండం సుదర్శన్‌రెడ్డి .. ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా

గుండం సుదర్శన్ రెడ్డి తండ్రి రమేష్ రెడ్డి, హిందూ, వయస్సు 25 సంవత్సరాలు, ప్రైవేట్ ఉద్యోగి, ముబారక్ నగర్, పాములపల్లి రోడ్, గిద్దలూరు పట్టణం,గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 18-09-2023న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ 11-09-2023 **ఇట్లు**

శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,

వాది పరం అడ్వకేట్, గిద్దలూరు, ప్రకాశం జిల్లా. ఆంధ్ర ప్రదేశ్

సెల్ నెం. 9393442442

ఆర్డర్ 21, రూల్ 66 సి.పి.సి నోటీసు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం.78/2022

ఇన్

ఓఎస్.నెం.195/2021

చేగిరెడ్డి నల్లక్క గారి రమణారెడ్డి అలియాస్ వెంకటరమణారెడ్డి ...... డిక్రీహోల్డర్

ఎదిరి

పోతిరెడ్డి పుల్లమ్మ ....జె.డి.ఆర్.

టు,

జెడిఆర్:

పోతిరెడ్డి పుల్లమ్మ భర్త లేట్ వెంకటరెడ్డి, వయస్సు 66సం॥లు, హిందు, ఆస్తుల వలన జీవనము,బోగోలు గ్రామం, అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా.

ఈ నెంబరు అమలు అర్జీలో ఈ.పి. షెడ్యూల్ ఆస్తిని వేలం వేయు నిమిత్తం డి.హెచ్.ఆర్ అమలు అర్జీని దాఖలు చేసుకొనియున్నారు. సదరు అమలు అర్జీలో ఆర్డర్ 21, రూల్ 66 సి.పి.సి నోటీసు (సేల్ నోటీసు) నిమిత్తము 25.09.2023వ తేదికి వాయిదా వున్నది. సదరు పిటిషన్‌లో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల 25.09.2023వ తేదిన ఉదయం 10:30 గం.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమునందు పిటిషన్‌ను విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు

తేది:11.09.2023 **శ్రీ ఎస్.వి.నాగేంద్రబాబు**

పిటిషనర్/వాది పరం అడ్వకేట్, గిద్దలూరు.

సెల్ నెం.9866802375

మహారాజశ్రీ ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A.NO.1573/2022

IN

M.H.O.P.NO.115/2019

ఏల్చూరి సాయిరామ్ .....పిటీషనర్

మరియు

వేమూరి రాజేష్ వగైరా .... రెస్పాండెంట్స్

టు

1) బల్సా శారద భర్త (లేటు) సీతాపతి

(13వ రెస్పాండెంటు)

2) బల్సా కమలకుమారి తండ్రి (లేటు) సీతాపతి

(14వ రెస్పాండెంటు)

3)బల్సా లక్ష్మీ తండ్రి (లేటు) సీతాపతి

(15వ రెస్పాండెంటు)

పై వారందర నివాసం డోర్ నెం. 18-1-5, పత్తివారి వీధి, ఒంగోలు, ప్రకాశంజిల్లా..

పై నెంబరు గల పిటీషన్ లో కోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేది 29-09-2023 నకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షముగా విచారించి తీర్మానించ బడునని తెలియచేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 29-09-2023

స్థలం : ఒంగోలు

తేది : 11-09-2023 **ఇట్లు**

మాచిరాజు శేషు మోహన రావు

కొంపల్లి విశ్వేశ్వరరావు

న్యాయవాదులు, ఒంగోలు.

సెల్ నెం : 99893 45995

మహారాజశ్రీ ప్రకాశంజిల్లా ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A.NO.1572/2022

IN

M.H.O.P.NO.115/2019

ఏల్చూరి సాయిరామ్ .... పిటిషనర్

మరియు

వేమూరి రాజేష్ వగైరా .... రెస్పాండెంట్స్

To

1) బల్సా శారద భర్త (లేటు) సీతాపతి

(13వ రెస్పాండెంటు)

2)బల్సా కమలకుమారి తండ్రి (లేటు) సీతాపతి

(14వ రెస్పాండెంటు)

3) బల్సా లక్ష్మీ తండ్రి (లేటు) సీతాపతి

(15వ రెస్పాండెంటు)

పై వారందరి నివాసం డోర్ నెం.18-1-5, పత్తివారి వీధి, ఒంగోలు, ప్రకాశంజిల్లా,

పై నెంబరు గల పిటీషన్ లో కోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసు లు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేది.29-09-2023 నకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలెను. లేని యెడల మీ పరోక్షముగా విచారించి తీర్మా నించబడునని తెలియచేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 29-09-2023

స్థలం : ఒంగోలు

తేది : 11-09-2023 **ఇట్లు**

మాచిరాజు శేషు మోహనరావు.

కొంపల్లి విశ్వేశ్వరరావు

న్యాయవాదులు, ఒంగోలు.

సెల్ నెం : 99893 45995

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 214/2023

జెర్రిపోతు భూలక్ష్మమ్మ అలియాస్ జర్రిపోతుల భూలక్ష్మమ్మ .. వాది

వర్సస్

జెర్రిపోతు చిన్న గురయ్య వగైరాలు .. ప్రతివాదులు

To,

3వ ప్రతివాది

జెర్రిపోతు వెంకట రత్నం తండ్రి చిన్న గురయ్య, హిందూ,వయస్సు 40 సంవత్సరాలు, ప్రైవేట్ ఉద్యోగి,

4వ ప్రతివాది

జెర్రిపోతు రాజేశ్వరి భర్త వెంకట రత్నం, హిందూ,వయస్సు 36 సంవత్సరాలు, గృహిణి,

3,4వ ప్రతివాదుల చిరునామా

వట్టివేపమాని పల్లి గ్రామం, అల్లీనగరం గ్రామం మజారా, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 14-09-2023న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ :11-09-2023

ఇట్లు

శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,

వాది పరం అడ్వకేట్, గిద్దలూరు, ప్రకాశం జిల్లా. ఆంధ్ర ప్రదేశ్

సెల్ నెం. 9393442442

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO 401/2023

IN

O.S.NO: 214/2023

జెర్రిపోతు భూలక్ష్మమ్మ అలియాస్ జర్రిపోతుల భూలక్ష్మమ్మ .. పిటిషనర్ / వాది

వర్సస్

జెర్రిపోతు చిన్న గురయ్య వగైరాలు ..రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To,

3వ రెస్పాండెంట్ / ప్రతివాది

జెర్రిపోతు వెంకట రత్నం తండ్రి చిన్న గురయ్య, హిందూ,వయస్సు 40 సంవత్సరాలు, ప్రైవేట్ ఉద్యోగి,

4వ రెస్పాండెంట్ / ప్రతివాది

జెర్రిపోతు రాజేశ్వరి భర్త వెంకట రత్నం, హిందూ,వయస్సు 36 సంవత్సరాలు, గృహిణి,

3,4వ రెస్పాండెంట్లు / ప్రతివాదుల చిరునామా

వట్టివేపమాని పల్లి గ్రామం, అల్లీనగరం గ్రామం మజారా, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 14-09-2023న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను **విమర్శించి తీర్మానించబడును.**

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు

తేదీ: 11-09-2023 **ఇట్లు**

శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,

పిటిషనర్/వాది పరం అడ్వకేట్, గిద్దలూరు, ప్రకాశం జిల్లా. ఆంధ్ర ప్రదేశ్

సెల్ నెం. 9393442442

మార్కాపురం ఎస్ఐ సస్పెన్షన్

- ఇద్దరు కానిస్టేబుళ్లు కూడా..
- ఓ కేసులో డబ్బు గుంజిన వైనం
- ఉత్తర్వులు జారీ చేసిన ఎస్‌పి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఒక కేసు విషయంలో నిందితుడిని భయపెట్టి రూ.2.60 లక్షలు వసూలు చేశారన్న ఆరోపణల నేపథ్యంలో మార్కాపురం పట్టణ ఎస్ఐ శశికుమార్ సస్పెండయ్యారు. ఈయనతో పాటు డబ్బా రైటర్ పి శ్రీనివాసులు, ఐడీ పార్టీ కానిస్టేబుల్ దూదేకుల మౌలాలిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. అందిన సమాచారం ప్రకారం.. పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడు, అదే గ్రామానికి చెందిన యువతి ప్రేమించుకున్నారు. పెద్దలను ఎదురించి అయినా వివాహం చేసుకోవాలని ప్రయత్నంలో ఉండగా ఓ యువతి జులై 3వ తేదీన తన ఇంట్లో నుంచి వచ్చేసి మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్‌లో ఉండి ఆ యువకుడి ఫోన్ చేయడంతో ఆ యువకుడు మార్కాపురం చేరుకొని యువతిని తీసుకొని చెన్నై వెళ్లిపోయాడు. ఈ మేరకు యువతి కుటుంబ సభ్యులు జులై 4వ తేదీన మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పట్టణ ఎస్ఐ ఎ.శశికుమార్ అపహరణ, పోక్సో, మానభంగం చట్టాల కింద కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడిని వెతుకుతున్న క్రమంలో ఈ జంట చెన్నైలో ఉన్నట్లు జూన్ 17వ సమాచారం తెలుసుకున్న పట్టణ పోలీసులు వారితో సంప్రదింపులు జరపగా ఆ యువకుడు తాను పోలీసులకు లొంగిపోతానని తెలుపడంతో మార్కాపురం నుంచి అద్దె వాహనాన్ని తీసుకొని చెన్నై వెళ్లిన పోలీసులు జూలై 19న వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని న్యాయమూర్తి

మార్కాపురం పట్టణ పోలీస్ సేష్టన్

ఎదుట హాజరు పరచగా న్యాయమూర్తి 90 రోజుల రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు ఆ యువకుడిని మార్కాపురం ఉప కారాగారానికి తరలించారు. ఈ కేసు వ్యవహారంలో మొత్తంగా చక్రం తిప్పన డబ్బా రైటర్ శ్రీనివాసులు నిందితుడి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చాడు. 'మీ వాడికి ఏమీ కాదు.. నేను ఎస్ఐతో మాట్లాడి కేసు లేకుండా చేస్తాను' అని చెప్పి వారి వద్ద నుంచి రూ.2.60 లక్షల డబ్బులు తీసుకున్నాడు. ఆ డబ్బులను నిందితుడి కుటుంబ సభ్యులు వారి ఇంట్లో ఉన్న గేదెలను అమ్మి మరీ ఐడీ పార్టీ కానిస్టేబుల్ దూదేకుల మౌలాలికి ఇచ్చారు. తీరా ఆ కేసు మార్కాపురం డీఎస్పీ పరిధిలో ఉండటంతో చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్లడంతో అతని అరెస్టును ఎవరూ ఆపలేకపోయారు. ఈ కేసులో ముద్దాయిగా ఉన్న వ్యక్తి 40 రోజులు జైలు జీవితం గడిపాడు. పైపెచ్చు మార్కాపురం పట్టణ పోలీస్ సేష్టన్‌లో అతని పేరిట 728 నెంబర్ రౌడీషీట్‌ను కూడా తెరిచారు. తీరా జైలు జీవితం గడిపి బయటకు వచ్చిన సదరు యువకుడు తాను మోసపోయానని గ్రహించి జరిగిన విషయాన్ని మార్కాపురం డీఎస్పీ జి వీరరాఘవరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన అతడి వద్ద నుంచి లిఖితపూర్వకంగా స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న పట్టణ ఎస్ఐ ఎ.శశికుమార్, డబ్బా రైటర్ పి శ్రీనివాసులు, ఐడీ పార్టీ కానిస్టేబుల్ దూదేకుల మౌలాలిని తన కార్యాలయానికి పిలిపించుకొని వారి ద్వారా జరిగిన ఘటనపై ఆరా తీశారు. పద్ధతి మార్చుకొని విధులు నిర్వర్తించాలని హెచ్చరించారు. కేసుకు సంబంధించి నిందితుడి వద్ద నుంచి తీసుకున్న నగదు తిరిగి ఇవ్వాలని డీఎస్పీ ఆదేశించడంతో రూ.1,50,000 హుటాహుటిన ఎస్ఐ శశికుమార్, డబ్బా రైటర్ పి శ్రీనివాసులు తిరిగి నిందితుడికి చెల్లించారు. ఈ మొత్తం ఎపిసోడ్‌లో ఎస్ఐ చెబితేనే తాము ముద్దాయి కుటుంబ సభ్యుల వద్ద నుంచి డబ్బులు తీసుకున్నట్లు ఇరువురు కానిస్టేబుళ్లు డీఎస్పీ ఎదుట అంగీకరించారు. దీంతో డీఎస్పీ జి వీరరాఘవరెడ్డి ఈ ముగ్గురు పోలీసుల వద్ద నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి లిఖితపూర్వకంగా జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్‌కు అందజేయడంతో ఆమె జిల్లా నిఘా విభాగం అధికారుల చేత రహస్య విచారణ జరిపించారు. ఎస్ఐతో పాటు డబ్బా రైటర్ పి శ్రీనివాసులు తప్పు చేసినట్లు రుజువు కావడంతో వీరిద్దరితో పాటు మధ్యవర్తిత్వం వహించిన కానిస్టేబుల్ దూదేకుల మౌలాలిని కూడా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు.

బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎదురెదురుగా వస్తున్న రెండు మోటారు సైకిళ్లు ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన యర్రగొండ పాలెం సమీపంలోని 565 జాతీయ రహదారిపై అనకుంట రెస్ట్ రూం దగ్గర జరిగింది. యర్రగొండపాలేనికి చెందిన శివయ్య, శ్రీకాంత్ అనే వారు రెండు మోటారు సైకిళ్లపై ఒకరు మార్కాపురం వెళ్తుండగా, మరొకరు యర్రగొండపాలెం వస్తుండగా సోమవారం అనకుంట సమీపంలోని రెస్ట్ రూం దగ్గర ఢీకొన్నాయి. దీంతో శివయ్య, శ్రీకాంత్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మిల్లంపల్లి టోల్‌ప్లాజా అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులను యర్ర గొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్సల అనంతరం వారిని మెరుగైన చికిత్సల కోసం మార్కాపురంలోని జిల్లా వైద్యశాలకు తరలించారు.

చందలూరులో శివాలయం గుడి ప్రతిష్ట

ప్రజాశక్తి-దరిశి: మండలంలోని చందలూరు గ్రామంలో సోమవారం శివాలయం గుడి ప్రతిష్ట, ధ్వజస్తంభం ఏర్పాటు కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దరిశి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ నాయకులు నాగేశ్వరరావు, సత్యనారాయణ, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నేడు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-దరిశి: ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు మంగళవారం గవర్నమెంటు హైస్కూల్‌లో జరుగుతాయని దరిశి మండల ఎస్‌డిఎఫ్ కోఆర్డినేటరు సాంబయ్య ఒక ప్రకటనలో తెలిపారు. డిఇఒ ఉత్తర్వుల మేరకు 14, 15 సంవత్సరాల బాలబాలికలకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు.

టిడిపి బంద్ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

చేరుకుని ఎమ్మెల్యేను విడుదల చేయాలని ఆందోళన చేపట్టారు. దీంతో అద్దంకి పట్టణంలో ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఇక ఒంగోలు పట్టణంలోనూ బంద్ నేపథ్యంలో పోలీసులు గట్టిగా దృష్టిసారించారు. పార్టీ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి కూడా ఇక్కడే ఉన్నందున ఎస్‌పి నేరుగా రంగంలోకి దిగారు. పట్టణంలో కదలికలపై భారీగా నిఘా పెట్టారు. ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ వ్యూహాత్మంగా ఆందోళన చేపట్టారు. ఆయన తన ఇంటిలో కాకుండా వేరేచోట ఉన్నారు. కార్యకర్తలను మిరియాలపాలెం సెంటర్‌కు చేరుకోవాలని చెప్పారు. పోలీసుల వలయాన్ని ఛేదించుకుని ఆయన అక్కడకు చేరుకున్నారు. పార్టీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ కూడా అక్కడకు వచ్చారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున వీరిచుట్టూ చేరారు. అక్కడనుంచీ ర్యాలీ చేపట్టారు. పోలీసులు అరెస్టు చేసేందుకు అడుగడుగునా ప్రయత్నం చేశారు. కార్యకర్తలు అడ్డుపడ్డారు. ట్రంకురోడ్డు మీదుగా గాంధీరోడ్డు, సెంట్రల్‌కేఫ్ మీదుగా మంగమూరు రోడ్డుకు చేరుకునేయత్నం చేశారు. ర్యాలీలోబాగా ఒత్తిడికి గురైన దామచర్ల గాంధీపార్కు సమీపంలోని పార్టీ నేతకు చెందిన ఇంట్లోకి వెళ్లి కాసేపు విశ్రాంతి తీసుకున్నారు. పోలీసులు అక్కడ హౌస్ అరెస్టు ప్రకటించారు. కొద్ది సేపటి తర్వాత బయటకు వచ్చిన జనార్దన్ మళ్లీ ర్యాలీ కొనసాగించారు. పోలీసులు భారీగా అడ్డుకున్నారు. ప్రకాశం పంతుల విగ్రహం వద్దకు వెళ్లారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయనచుట్టూ చేరారు. పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని ఆయన్ని మంగమూరు రోడ్డుమీదుగా తీసుకుపోయి ఇంటికి పంపించారు. బంద్‌కు జనసేన కూడా మద్దతు ప్రకటించింది. ఆపార్టీ కార్యాలయంలో బంద్‌లో పాల్గొనేందుకు వేచి ఉన్న పార్టీ జిల్లా అధ్యక్షుడు రియాజ్‌ను, నేతలను పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా వ్యాప్తంగా బంద్ కార్యక్రమాలు చేపట్టారు. మండలాల్లోనూ నేతలను అరెస్టులు చేశారు. ఇళ్ల నుంచే కొందరు నిరసన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెండు జిల్లాల్లో బంద్ ప్రశాంతంగా జరిగింది.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పొదిలి: గ్రామాల సమగ్ర అభివృద్ధికి సచివాలయాలు దోహదపడతాయని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మల్లవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీ, బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ భవనాలను ఆయన కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఆంధ్ర రాష్ట్రంలో సాధ్యమయ్యేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామాలలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాస్‌రెడ్డి, నూర్జం బేగం, గొలమారి చెన్నారెడ్డి, వినోద్, ఎర్రమూడి వెంకటేశ్వర్లు, రబ్బాని, ముల్లా జాకీర్, కొనకనమెట్ల మండల అధ్యక్షుడు మోరా శంకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పాల్గొన్నారు.

అందరినీ జైలుకు పంపాలనుకొంటే ఎలా?: డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

తాను జైలుకు వెళ్లాడని అందర్నీ జైలుకు పంపాలని సైకో లాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వ్యవహరించడం దారుణమని కనిగిరి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. చంద్రబాబు అరెస్టు రిమాండ్ క్రమంలో మూడు రోజులపాటు గృహ నిర్బంధంలో ఉన్న టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నల్ల కండువా మెడలో ధరించి తెలుగు మహిళలతో కలిసి సోమవారం సాయంత్రం నిరసన తెలియజేశారు. చంద్రబాబు అరెస్ట్, రిమాండ్ అప్రజాస్వామికమని అన్నారు. అరెస్టును వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసన తెలిసే తెలిపేందుకు వీలు లేకుండా గృహ నిర్బంధాలు చేయడం, పోలీసు చేత దాడులు చేయించడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు పాల్గొన్నారు.

బాపట్లలో కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-బాపట్ల: బాపట్లలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకుని ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. సోమవారం పట్టణ సీఐ యు శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 10న బాపట్ల పట్టణం రాజీవ్ గాంధీ కాలనీ పాత కబేళ వద్ద అక్రమంగా తరలిస్తున్న రూ.లక్ష 44 వేల విలువైన కర్ణాటక రాష్ట్ర మద్యంతో ఉన్న 907 క్వార్టర్ బాటిళ్లు, 60 ఫుల్ బాటిళ్లు మొత్తంగా 1023 బాటిళ్లు కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మద్యాన్ని తరలిస్తున్న చీరాల మండలం వాడరేవుకు చెందిన కట్ట కోకిల, స్టువర్ట్‌పురం 3వ గ్యాంగ్‌కు చెందిన వల్లభ ఝాన్సీ, వాడరేవుకు చెందిన చిన్న పోతుల సాయి, ఒంగోలు నగరం మహేంద్రానగర్ 1వ లైనుకు చెందిన షేక్ బాషా, వేటపాలెం మండలం దేశాయిపేటకు చెందిన సరస సందీప్, వాడరేవుకు చెందిన మణికంఠలను బాపట్ల డిఎస్పి వెంకటేశులు ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐ రఫీ పోలీసు సిబ్బందితో మద్యం తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-దొనకొండ: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న రామాంజనేయులు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందటం అభినందనీయమని ఎంపీపీ ఉషామురళి అన్నారు. రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు పొందిన హెచ్‌ఎం రామాంజనేయులును పాఠశాల 1998-99 పూర్వ విద్యార్థులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఉషామురళి మాట్లాడుతూ బాధ్యతలు చేపట్టిన రెండేళ్లకే పాఠశాలను అభివృద్ధిలో కార్పొరేట్‌కు ధీటుగా నిలిపిన హెచ్‌ఎం రామాంజనేయులు ప్రజల్లో గుర్తింపు పొందారన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉత్తమ అవార్డు గ్రహీత రామాంజనేయులును శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పాఠశాలకు చెందిన ఖోఖో క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులు ఇవ్వడం లేదు

ప్రజాశక్తి వార్తకు సర్పంచి స్పందన

ప్రజాశక్తి-పిసిపల్లి: 'దళిత కాలనీలో సమస్యల చిట్టా' అనే శీర్షికతో ప్రజాశక్తిలో సోమవారం కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే. ఈ శీర్షికకు స్పందించిన వెంగళాయపల్లి సర్పంచి కరణం తిరుపతయ్య ప్రజాశక్తితో మాట్లాడారు. పంచాయతీలో నిధులున్నప్పటికీ సుమారు ఒకటిన్నర సంవత్సరం నుంచి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల కాలేదని ఆయన తెలిపారు. గతంలో చేసిన పనులకు, ఎంబుక్‌లో నమోదు చేసిన కొరవ పనులకు బిల్లులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శానిటేషన్, పారిశుధ్యం, లైట్ల కోసం తన సొంత నిధులు ఖర్చు చేసినప్పటికీ బిల్లులు రాలేదన్నారు. పంచాయతీలో నిధులున్నా విడుదల కాకపోవడంతో ఎటూ పాలుపోని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు.

కోనేరులో పడి..

మృతిచెందిన బాలుడు గుర్తింపు

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని రామకూరు గ్రామంలోని కొండపై ఉన్న, రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోని కోనేరులో పడి మరణించిన బాలుడి వివరాలను గుర్తించినట్లు, రేణింగవరం ఎస్ఐ కేకే తిరుపతిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతి చెందిన బాలుడు చీరాలలోని పద్మశాలి కల్యాణ మండపం ఎదురుగా, బస్టాండ్ దగ్గర ఉన్న దామర్ల రామకృష్ణ కుమారుడు దామర్ల సాయి అఖిల్(10)గా గుర్తించినట్లు చెప్పారు. రామకూరులోని కొండపై ఉన్న కోనేరులో బాలుడు పడి మరణించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఎస్ఐ తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం.. దామర్ల రామకృష్ణకు మార్టూరు మండలం వలపర్ల గ్రామంలో బంధువులు ఉన్నారు. బంధువుల ఇంటికి వచ్చిన రామకృష్ణ, తన ఇద్దరు పిల్లలైన కుమారుడు సాయి అఖిల్(10), కుమార్తె అనుశ్రీలను తీసుకొని పక్క గ్రామమైన రామకూరు కొండపై ఉన్న తరువాత తండ్రి రామకృష్ణ, అక్క అనుశ్రీలు వెళదామని చెబుతుండగా, ఈత కొడతానని పక్కగా వెళ్లిన సాయి అఖిల్ కోనేరులోకి దిగుతుండగా, కోనేరు అంచున పాచి పట్టి ఉండటంతో జారి కోనేరులోకి వెళ్లిపోయాడు. కుమారుణ్ణి రక్షించుదామని తండ్రి రామకృష్ణ కూడా కోనేరులో దూకగా, అతను కూడా ప్రమాద స్థాయికి వెళుతుండగా అనుశ్రీ తన చున్నీని తండ్రి రామకృష్ణకు అందించడంతో, చున్నీ సహాయంతో ఒడ్డుకు చేరుకున్నాడు. కళ్లముందే అఖిల్ కోనేరులో మునిగిపోతుండటం చూసి తండ్రి రామకృష్ణ, అక్క అనుశ్రీ తల్లడిల్లిపోయారు. ఈ విషయాన్ని చెబితే అప్పటికే పక్షవాతం, గుండెజబ్బుతో బాధపడుతున్న తన భార్య లక్ష్మి ఏమవుతుందోనని భయపడి, ఎవరికీ చెప్పకుండా కుమార్తెను తీసుకొని రామకృష్ణ చీరాల వెళ్లాడు. అక్కడ తన కుమారుడు మరణించిన విషయం పెద్ద కుమార్తెకు, అల్లుడికి చెప్పాడు. తరువాత భార్య లక్ష్మికి తెలిసి ఆమె స్పృహ కోల్పోయింది. ఆదివారం సాయంత్రానికి రేణింగవరం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ తిరుపతి రావును కలిసి, రామకూరు కొండపై కోనేరులో మరణించింది తన కుమారుడేనని రామకృష్ణ తెలియజేశాడు. బాలుడు సాయి అఖిల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి పంపామని ఎస్ఐ తిరుపతిరావు తెలిపారు. రేణింగవరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బంద్ విజయవంతం

పలుచోట్ల ధర్నాలు, రాస్తారోలు

ప్రజాశక్తి - అద్దంకి

టిడిపి అధినేత చంద్రబాబును అప్రజాస్వామ్యంగా అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేసి రాజమండ్రి జైలుకి తరలింపుకు నిరసనగా టిడిపి ఇచ్చిన రాష్ట్ర బంద్ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నామ్ రోడ్‌పై బైఠాయించి రాస్తా రోకో చేశారు. ఎంఎల్ఎ గొట్టిపాటి, టిడిపి నాయకులను సీఐ బి రమేష్ బాబు, ఎస్ఐ అనిల్‌కుమార్ అదుపులోకి తీసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 41నోటీసు జారీ చేసి విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 40ఏళ్ళు సుదీర్ఘ రాజకీయ అనుభవం, మాజీ సిఎం, ప్రతిపక్ష నేత చంద్రబాబును సైకో సిఎం జగన్ కళ్ళల్లో ఆనందాన్ని చూడడానికి సిఐడి అధికారులు శుక్రవారం అక్రమ కేసులు పెట్టారని అన్నారు. జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబును నంద్యాల నుండి గంటల తరబడి రోడ్డుపై ఉంచారని అన్నారు. ఏసిబి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌పై జైలుకి తరలించడం దుర్మార్గమైన చర్యని అన్నారు. వైసిపి ఎన్ని కుట్రలు, కేసులు పన్నినా టిడిపిని ఏమీ చేయలేరని అన్నారు. నిరసన కార్యక్రమంలో నాగినేని రామకృష్ణ, కరి పరమేష్, కె నాగేశ్వరరావు, చిన్ని లక్ష్మి శ్రీనివాసరావు, కుక్కపల్లి ఏడుకొండలు, కె రామారావు, దామా సురేంద్ర, జయకృష్ణ, డి నాగేశ్వరరావు, రావూరి రమేష్, డి రాజేష్ పాల్గొన్నారు. సోమవారం జరిగిన బంద్‌కు సహకరించిన వారికి పేరుపేరునా ఎంఎల్ఎ గొట్టిపాటి కృతజ్ఞతలు తెలిపారు.

కొల్లూరు : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి మండల కన్వీనర్ మైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో బంద్ చేశారు. ఈ సందర్భంగా మండలంలో 144సెక్షన్ అమల్లో ఉందని సీఐ, ఎస్ఐ బంద్ నిర్వహిస్తున్న మురళీకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

రేపల్లె : చంద్రబాబు అరెస్ట్‌పై టిడిపి రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలో పోలీసులే శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని టీడీపీ నాయకులు జీవి నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షులు ఆర్ మహేష్ ధ్వజమెత్తారు. పోలీసులు అధికార పార్టీ అనుచరులుగా పని చేస్తున్నారని ఆరోపించారు. టిడిపి బంద్ పిలుపుతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. శాంతి యుతంగా బంద్ చేస్తున్న నాయకులను పోలీసుల అడుగడుగునా అడ్డుకున్నారు. ఎక్కడికక్కడే బంద్‌లో పాల్గొన్న వారిని అదుపులోకి తీసుకున్నారు. టీడీపీ, జనసేన కార్యకర్తలపట్ల పోలీసులు దారుణంగా ప్రవర్తించారని నాయకులు ఆరోపించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. అంబేద్కర్ రాజ్యాంగానికి జగన్ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాక్షస పాలనకు చమరగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

భట్టిప్రోలు : టిడిపి బంద్ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి తునుగుంట్ల సాయిబాబాను, టిడిపి మండల మాజీ కన్వీనర్ వై కరుణ శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కనపర్తి సుందర్రావును గృహనిర్బంధం చేశారు. టిడిపి మండల అధ్యక్షులు వాకా శేషుబాబు, నాయకులు సిరాజుద్దీన్, వేములపల్లి జగన్నాధరావు, రత్నప్రసాద్, రాయన ప్రసాద్, ఎడ్ల జయశీలరావు, మరి కొంతమందితో పాటు బందుకు మద్దతును ప్రకటించిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి మనోజ్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్లో నిర్బందించారు.

కారంచేడు : టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో సోమవారం నల్ల బ్యాడ్జీలతో స్థానిక టిడిపి కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తమ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తుంటే ఎందుకు అరెస్టులు చేస్తున్నారని ఏఎంసీ మాజీ చైర్మన్ యార్లగడ్డ చౌదరి ప్రశ్నించారు. తాము శాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన వ్యక్తం చేస్తుంటే పోలీసులు అడ్డుకోవడం ఏమిటని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతిన వెంకటేశ్వర్లు, పాతూరి ఆదిలక్ష్మి, విలేకర్ శీను, కొల్లా భాస్కర్, బోయిన శీను పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : చంద్రబాబు అరెస్ట్, రిమాండుకు నిరసనగా చేపట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది. బందుకు సహకరించాలని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు పిలుపు మేరకు వ్యాపార వర్గాలు, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు స్వచ్ఛందంగా మద్దతుగా నిలిచారు. జనసేన, సీపీఐ, లోక్‌సత్తా, జైభీమ్ పార్టీ బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. టీడీపీ శ్రేణులు సిఎం వైఎస్ జగన్, వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మార్టూరు, పర్చూరు, చిన్నగంజాం, ఇంకొల్లు, కారంచేడు, యద్దనపూడి మండలాల్లో నేతలను సోమవారం తెల్లవారు జాము నుండే అరెస్ట్ చేసి స్టేషన్లకు తరలించారు.

చెరుకుపల్లి : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి శ్రేణులు బంద్ పాటిం చాయి. దుకాణదారులు స్వచ్ఛందంగా షాపులను మూసివేశారు. వాణిజ్య సంస్థలను టిడిపి శ్రేణులు మూయించారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. అక్కడక్కడ తెరిచిన కొన్ని కార్యాలయాలను టిడిపి నాయకులు వెళ్లి మూసి వేయించారు. టిడిపి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ముందస్తు జాగ్రత్తగా పోలీసులు

పర్చూరు : స్థానిక టిడిపి కార్యాలయంలో సామూహిక దీక్ష చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్, రంగా విగ్రహాలకు పూలమాల మాల వేసి నివాళి అర్పించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి సామూహిక నిరాహార దీక్షలు చేశారు. టిడిపి కార్యాలయం నుండి బొమ్మల సెంటర్ వరకు ర్యాలి నిర్వహించారు. అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని నినాదాలు చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఉషారాణి, టిడిపి ఇంకొల్లు మండల అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు మానం హరిబాబు, టిడిపి నాయకులు గొట్టిపాటి వెంకటరావు, అగ్నిగుండాల వెంకటకృష్ణ, కాపు రవిచంద్ర, గౌస్, దాసి కిరణ్, మల్లికార్జున్, తంగెళ్ళ మల్లికార్జునరావు, సాంబయ్య , శ్రీధర్, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, మహిళా నేతలు జయమ్మ, రావిపాటి సంధ్య, ఉప్పుటూరి రమాదేవి, బత్తుల కృష్ణవేణి, రుక్మిణి పాల్గొన్నారు. పర్చూరు, కారంచేడు, యద్దనపూడి, చిన్నగంజాం, ఇంకొల్లులో టిడిపి నేతలను వేకువజామునుండే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. స్టేషన్లలోనే నిరసన దీక్షలు చేశారు.

బాపట్ల : మండలం నందిరాజుతోట వద్ద జాతీయ రహదారిపై టిడిపి కార్యకర్తలు బైఠాయించి రాస్తారోకో చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమాచారం తెలుసుకున్న రూరల్ పోలీసులు రాస్తారోకో వద్దకు చేరుకున్నారు. కొంతసేపు రాస్తారోకో చేసిన టిడిపి నాయకులు అప్పటికే అక్కడి నుండి వెళ్లిపోయారు.

యద్దనపూడి : మండలంలోని యద్దనపూడి, యనమదల, పోలూరి గ్రామాలలో టిడిపి నాయకుల బంద్ ప్రశాంతంగా జరిగింది. బంద్ సందర్భంగా ర్యాలి నిర్వహించారు. చంద్రబాబు రిమాండ్‌కు నిరసనగా చేపట్టిన బంద్‌లో టిడిపి నాయకులు సీతయ్య, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, వెంకటరావు, శ్రీను పాల్గొన్నారు.

పర్చూరు : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ వాదులు విధులు బహిష్కరించినట్లు బార్ అసోయేషన్ అధ్యక్షులు కొల్లా నరేంద్రకుమార్ తెలిపారు. నిరాధారమైన ఆరోపణలతో అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు.

ర్యాలీలో పాల్గొన్న అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి

బాపట్ల జాతీయ రహదారిపై రాస్తారోకో

చెరుకుపల్లి పోలీసు స్టేషన్లో టిడిపి నేతలు

కనిపించని బంద్ ప్రభావం

ప్రజాశక్తి - బాపట్ల : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చినప్పటికీ సోమవారం బాపట్లలో బంద్ ప్రభావం పెద్దగా కనిపించలేదు. అయితే టిడిపి నాయకులు దుకాణాలను బంద్ చేయించే ప్రయత్నం చేయడంతో పోలీసులు అడ్డుకున్నారు. టిడిపి నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

కుట్రపూరితంగా చంద్రబాబు అరెస్టు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఏలూరి సాంబశివరావు

టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు, రిమాండ్ విధించడంలో వైసిపి ప్రభుత్వం కుట్రపూరితంగా చేసిందని, మచ్చలేని చంద్రుడిలా చంద్రబాబు బయటకు వస్తారని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రకటనలో పేర్కొన్నారు. చంద్రబాబుకు ఏదైన హాని జరిగితే జగన్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. .జగన్ కళ్ళలో ఆనందం చూసేందుకే చంద్రబాబు విషయంలో అధికారులు అత్యుత్సాహం చూపుతున్నారని మండిపడ్డారు. సీఐడీ వ్యవస్థను జగన్ జేబు వ్యవస్థగా మార్చారని అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రానికి భవిష్యత్తు లేదన్నారు. అక్రమ అరెస్టుకు అత్యుత్సాహం చూపిన అధికారులు, ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యకర్తలు సంయమనం పాటించాలని అన్నారు.

న్యాయం గెలుస్తుందనే నమ్మకం ఉంది

ప్రజాశక్తి - బాపట్ల

వేగేశన నరేంద్రవర్మ

వైసీపీ ప్రభుత్వం ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ, రాజకీయ కక్షలకు పాల్పడుతోంని టిడిపి ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. చంద్రబాబు అరెస్టు దారుణమని అన్నారు. విచారణ పేరుతో మానసిక ఒత్తిడికి గురిచేసి 24గంటలు దాటాక కోర్టుకు తీసుకువచ్చారని అన్నారు. విచారణ సమయంలో వీడియోలను సొంత మీడియా సంస్థలకు మాత్రమే విడుదల చేశారని అన్నారు. చట్టబద్ధత లేని ఇతర అధికారులు విచారణలో ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. కేబినెట్ తీర్మానంతో అసెంబ్లీ ఆమోదంతో చేసిన బడ్జెట్ ఖర్చులపై క్రిమినల్ కేసులు వేయడం చట్టవిరుద్ధమన్నారు. అవినీతికి మారుపేరు, ఆర్థిక నెరస్థుడైన జగన్ మిగతా వారిని కూడా అదేవిధంగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ది చెబుతారని అన్నారు.

ముఖద్వారానికి సుందరంగా ఏర్పాటు చేసిన స్టీలు అక్షరాలు

ముఖద్వారానికి స్టీల్ అక్షరాలు

ప్రజాశక్తి - వేటపాలెం : మండలంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కనక నాగవరపు అమ్మవారి దేవస్థానం ముఖద్వారానికి స్టీల్ అక్షరాలు ఏర్పాటు చేసినట్లు దేవస్థానం మాజీ చైర్మన్ అచింశెట్టి భానుమూర్తి సోమవారం తెలిపారు. రామన్నపేట గ్రామ సేనాది పతుల ఆధ్వర్యంలో ఘనంగా పూజా క్రతువులు నిర్వహించారు. రామనగర్ గ్రామస్తులు బొడ్డు వీరాంజీ నేయులు ధర్మపత్ని వెంకట శేషమాంబ రూ.25116, బొంబాయికి చెందిన అచ్యుతుని లక్ష్మి నరసింహ రావు ధర్మపత్నిపద్మజా రూ.10,116 విరాళంతో అక్షరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సభ్యులు బండ్ల బాబు, గ్రామ సేనాధిపతులు దేవన వెంకటేశ్వర్లు, బులసల రామలింగం, ఉమ్మిటి మాధవరావు, దేవన వెంకటసుబ్బారావు, ఓలుకుల పరమేశ్వరావు, పృధ్వి చెంచు సుబ్బారావు, ఉమ్మిటి యజ్ఞ నారాయణ, బండ్ల సురేంద్ర, దంతం శ్రీను, కుందాం నాగరాజు, రమాకాంతరావు, భాస్కరరావు, లవకుమార్, శివాజీ, పూజారి సాధు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కరణం వెంకటేష్

తప్పు చేస్తే శిక్ష తప్పదు : కరణం

ప్రజాశక్తి - చీరాల : చట్టం ముందు అందరు సమానులేనని, తప్పు చేసిన వాళ్లెంతటి వారైనా శిక్ష తప్పదని ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు. స్థానిక ఆర్అండ్‌బి అతిధి గృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో సూత్రదారైన చంద్రబాబు అరెస్టును ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి రాష్ట్ర వ్యాప్తంగా బంద్ ప్రకటించినప్పటికీ ప్రజలు ఎవరు సహకరించలేదని స్పష్టం చేశారు. చీరాల ప్రాంతంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బంది జరగలేదని అన్నారు. ప్రజలందరూ స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకుంటూ ప్రశాంత వాతావరణంలో ఉన్నారని అన్నారు. టిడిపి నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలను ఎవరు పట్టించుకోరని అన్నారు. రాబోయే ఎన్నికలలో వైసిపి జెండా ఎగరేస్తుందని అన్నారు. పేద ప్రజల పక్షాన అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, పట్టణ అధ్యక్షులు కోంద్రు బాబ్జి, గుంటూరు మాధవరావు, కౌన్సిలర్ మించాల సాంబశివరావు పాల్గొన్నారు.

తిరుపతిలో అవార్డు అందుకుంటున్న షేక్ ఖాశీం సాహెబ్

ఖాసింకు జ్యోతిష్య జ్ఞానరత్న అవార్డు

ప్రజాశక్తి - పర్చూరు : మండలంలోని ఉప్పుటూరుకు చెందిన జ్యోతిష్య, సంఖ్యా శాస్త్ర, వాస్తు నిపుణులు షేక్ అహమద్ ఖాసీం సాహెబ్‌కు అంతర్జాతీయ జ్యోతిష్య జ్ఞాన రత్న అవార్డు లభించింది. 23సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో ఆయన వాస్తు సేవలకు గుర్తుగా అవార్డు ప్రదానం చేసినట్లు తెలిపారు. ఆదివారం తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో అంతర్జాతీయ జ్యోతిష్య ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ అనంతశర్మ చేతుల మీదుగా అవార్డుని అందుకున్నట్లు తెలిపారు. ఖాసీం సాహెబ్ కు అవార్డు రావటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ హరిహరన్, డాక్టర్ కె విద్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
మంగళవారం 12 సెప్టెంబరు 2023

బంద్ సక్సెస్

గ్రామ గ్రామాన బంద్, రాస్తారోకోలు

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో సోమవారం ఇచ్చిన బంద్‌కు ఇచ్చిన పిలుపులో భాగంగా మండలంలోని వివిద గ్రామాల్లో టిడిపి ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. బ్యాంకులు, షాపులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు మూయించారు. ఉప్పుగుండూరులో రాస్తారోకో నిర్వహించారు. వారితో పాటు జనసేన బంద్‌కు మద్దతూ తెలిపి బంద్‌లో పాల్గొన్నారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో పెద్దఎత్తున రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు రోడ్డుపై అడ్డంగా పడుకొని నిరసన

మార్కాపురంలో రాస్తారోకో నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

తెలిపారు. రాస్తోరోకో నిలుపుదల చేసేందుకు సిఐ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ హరిబాబుల ఆధ్వర్యంలో నాయకులను అరెస్టుచేసి అందరిని పోలీస్ స్టెషన్‌కు తరలించారు. కేసులు నమోదుచేసి సాయంత్రం 2గంటల ప్రాంతంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తేళ్ళ మనోజ్, మాజీ అధ్యక్షుడు షేక్ ఖాజావలి, మాజీ ఎంపిపి వీరయ్యచౌధరి, జాన్సన్, సెల్వం, చేకూరపాడు, ఒమ్మెవరం సర్పంచ్‌లు రమేష్, బాలకోటి, గుమ్మడి సాయిబాబు, కె లక్ష్మి వరప్రసాదు, కనగాల శ్రీను, చాట్ల నారాయణ, ఇ వెంకటకష్ణారావు, జనసేన మండల అధ్యక్షులు భూపతి మురళీమోహన్, బాలిశెట్టి నాగేశ్వరరావు, ఎంపిటిసి శివకష్ణ, దనుష్, పి మధుబాబు, టి అంజి, పి సురేంద్ర, షేక్ రబ్బానీ, ఆయా గ్రామాల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో సోమవారం ఇచ్చిన బంద్‌కు ఇచ్చిన పిలుపులో భాగంగా వెలిగండ్ల మండలంలో సోమవారం బంద్ ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం టిడిపి నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, కొండు భాస్కర్‌రెడ్డి, కర్నాటి భాస్కర్‌రెడ్డి, పలువురు నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అన్ని పంచాయతీల్లోని గుడిపాటిపల్లి నుంచి హుస్సేన్ పురం వరకు 21 పంచాయతీల్లో బంద్ సంపూర్ణంగా నిర్వహించారు. పాఠశాలలు, సచివాలయాలను టిడిపి నాయకులు స్వయంగా వెళ్లి మూయించారు. ఈ కార్యక్రమంలో కేసరి రమణారెడ్డి, గంజి రాజశేఖర్‌రెడ్డి, గుంటక జయరాంరెడ్డి, ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి, పెరుగు శివ, బొబ్బ తిరుపతిరెడ్డి, ఆయా పంచాయతీలోని కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని బందును విజయవంతం చేశారు. **సిఎస్.పురం :** చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ పిలుపు మేరకు టిడిపి కార్యకర్తలు సోమవారం సిఎస్.పురంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో షాప్‌లను మూసి వేయించి నిరసన వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు బి.వెంగయ్య ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు మెయిన్‌రోడ్ వెంట ర్యాలీ నిర్వహించి సిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఇంతలో పోలీసులు రంగప్రవేశం చేసి ర్యాలీ చేస్తున్నా కార్యకర్తలను చెదర కొట్టారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. పోలీస్‌లు బలవంతంగా కార్యకర్తల్ని స్టేషన్ తరలించి అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేయబడిన వారిలో పార్టీ అధ్యక్షుడు వెంగయ్య, సీనియర్ నాయకులు షేక్.అబ్దుల్లా, ఎన్‌సి.మాలకొండయ్య, బండారు వెంకటాద్రి, నన్నసాని వరయ్యతో పాటు మరో పదిమందిని అరెస్ట్ చేశారు. ఈ ర్యాలీలో సి ఎస్.పురం సర్పంచ్ శ్రీరాం పద్మావతి, ఉపసర్పంచ్ పి.నరసయ్య, చావా శేఖర్, జి.వెంకటరామరాజు, బండారు వెంకటరామయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కాపురం :టిడిపి అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా టిడిపి అధిష్టానం సోమవారం రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ ముఖ్య నేతలందరినీ ముందుగా హౌస్ అరెస్ట్‌లు చేయగా... ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపేందుకు రోడ్డెక్కారు. ఎక్కడికక్కడ బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు మార్కాపురం ఆర్‌టిసి బస్టాండు వద్ద ఆందోళన జరుగుతోందని తెలుసుకుని పోలీసులు అరెస్ట్‌లు కొనసాగించారు. టిడిపి శ్రేణులను పోలీస్ట్‌స్టేషన్‌కు తరలించిన అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేయడం జరిగింది. **కనిగిరి :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు రిమాండ్ అనంతరం సోమవారం మూడవ రోజు టిడిపి శ్రేణులు నిరసనలు కొనసాగాయి. కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జీ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డినీ మూడవరోజు గహ నిర్బంధంలో పోలీసులు ఉంచారు. ఆయన నివాసం వద్ద భారీ కేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు పహార కాశారు. కాశిరెడ్డి కాలనీ వద్ద టీడీపీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు. **పెద్దారవీడు :** చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా స్థానిక బస్టాండు సెంటర్‌లో సోమవారం టిడిపి నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న పెద్దారవీడు పోలీసులు ధర్నా చేస్తున్న టిడిపి నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకున్నారు.

పెద్దారవీడులో రాస్తారోకో నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గొట్టం శ్రీనివాసరెడ్డి, గొట్టం వెంకటరెడ్డి, శ్రీను, సుబ్బారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **దొనకొండ :** టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్టు, రిమాండ్‌కు నిరసనగా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. మండల టీడీపీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు నేతృత్వంలో టీడీపీ నాయకులు ప్రధాన రహ దారిపై ర్యాలీగా వెళ్తూ ప్రజలకు, వ్యాపారస్తులకు చేతులెత్తి దండం పెడుతూ బంద్‌కు స్వచ్ఛంధంగా సహకరించాలంటూ విజ్ఞప్తి చేశారు. దీంతో పలువురు వ్యాపారస్తులు వారి దుకాణాలను బంద్ చేశారు. మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంతో టిడిపి అధ్యక్షుడు శివకోటేశ్వరరావు చర్చించి బంద్‌కు సహకరించాలంటూ కోరగా వారు అంగీకరించి పాఠశాలలను బంద్ చేశారు. ప్రశాంతంగా బంద్ చేస్తున్న టిడిపి నాయకులను ఎస్సై సైదుబాబు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మాజీ జడ్పీటిసీ పులిమి రమణాయాదవ్ మండల టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల సుబ్బారెడ్డి, కొమ్మతోటి సుబ్బారావులను పోలీసులు ఉదయాన్నే వారి ఇళ్ల వద్దకు వెళ్లి అదుపులోకి తీసుకొని ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలీస్‌స్టేషన్‌లో నిర్బందించారు. **కొనకనమిట్ల :** మండలంలోని పెదరికట్ల బస్టాండ్ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా సోమవారం బస్టాండ్ సెంటర్లో టిడిపి నాయకులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. టిడిపి నాయకులు బాలకష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **శింగరాయకొండ :** మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా సోమవారం నిర్వహించిన రాష్ట్ర బంద్ శింగరాయకొండలో విజయవంతమైంది. ఉదయం టీడీపీ నాయకులు రోడ్డు మీదకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలు, తహశీల్దార్ కార్యాలయం, మండల విద్యా శాఖ అధికారి కార్యాలయం, సబ్‌రిజిస్టర్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయాలను దగ్గరుండి మూయించారు. అది తెలుసుకున్న పోలీసులు సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై టి.శ్రీరామ్ ఆధ్వర్యంలో రంగంలోకి దిగి టిడిపి నాయకులను అక్కడ కనిపించిన వారిని అరెస్టు చేశారు. టిడిపి నాయకులు చీమకుర్తి కష్ణ, కోనపురెడ్డి వెంకటసుబ్బారావు, చిగురుపాటి శేషగిరి, గాలి హరిబాబు, శీలం సుబ్రహ్మణ్యంతోపాటు జనసేన నాయకులు బత్తిన రాజేష్ బందాన్ని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. **రాచర్ల :** టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, రాష్ట్ర బంద్ పిలుపు మేరకు గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాలతో రాచర్ల బస్సు స్టాండ్ వద్ద మండల టిడిని నాయకులు నిరసన తెలిపారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. **కొండపి :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర టిడిపి పిలుపు మేరకు కొండపి మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం బంద్ నిర్వహించారు. మండలంలోని ఉన్న ప్రైవేటు విద్యసంస్థలు , ప్రైవేటు రంగ యజమానులు కూడా స్వచ్ఛందంగా బంద్‌కు సంఘీబావం తెలిపారు. ఆరు మండలాలులోని ప్రజలు, ప్రజాస్వామ్య రక్షణకోసం స్వచ్ఛందంగా తరలి వచ్చి బంద్‌ను విజయవంతం జరుగుటకు తోడ్పడిన ప్రతి ఒక్క కార్యకర్తకి, నాయకులకు, తేదేపా పార్టీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యేస్వామి, దామచర్ల సత్య కృతజ్ఞతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత అదికార ప్రతినిది వసంతరావు, మండల పార్టీ అధ్యక్షులు బి.యలమందనాయుడు, మండల యూత్ అధ్యక్షులు కాలేషా, నన్నూరి సుబ్బరామయ్య, చింతలసోమయ్య, నేతి రవికుమార్, నాగేశ్వరరావు పాల్గొన్నారు. **మదిపాడు :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కి నిరసనగా మద్దిపాడు టిడిపి అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో సోమవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్స్, కాలేజిస్, బ్యాంక్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ మూసివేయించారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, యూనిట్ ఇన్‌ఛార్జీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు ,బూత్ ఇన్‌ఛార్జీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **దరిశి :** మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం అన్యాయమని టిడిపి, జనసేన నాయకులు పుల్లలచెరువు చిన్న, వరికూటి నాగరాజు అన్నారు. స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో టిడిపి, జనసేన రాష్ట్ర బంద్ పిలుపు మేరకు దరిశిలో రాస్తారోకో చేస్తున్న నాయకులును పోలీసులు అరెస్టు చేశారు. రాస్తారోకో చేస్తున్న నాయకులను, కార్యకర్తలను పోలీసులు వ్యాన్‌లో ఎక్కించుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

దర్శిలో రాస్తారోకో నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

అదేవిధంగా తాళ్ళూరులో కూడా నాయకులు ఆందోళన చేశారు. వారిని కూడా పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. **కొత్తపట్నం :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు, రిమాండ్‌కు నిరసిస్తూ టిడిపి నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భ:గా పోలీసులు అడ్డుకొని నాయకులను అరెస్టు చేశారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్ తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు శ్రీను, బలగాని వెంకటేశ్వర్లు, బలగాని నారాయణ, గేనం సుబ్బారావు, కోడూరు విష్ణు ఉన్నారు. **యర్రగొండపాలెం** :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అరెస్టుకు నిరసనగా సోమవారం టిడిపి చేపట్టిన రాష్ట్ర బంద్ యర్రగొండపాలెంలో పాక్షికంగా జరిగింది. ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా మూసివేశారు. మిగతా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు పని చేశాయి. బంద్ జరగకుండా పోలీసులు అడ్డుకున్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబును హౌస్ అరెస్టు చేశారు. మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. పోలీసులు ర్యాలీని అడ్డుకొని నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో టిడిపి నాయకులు కోటా డేవిడ్, మంత్రూ నాయక్, కామేపల్లి వెంకటేశ్వర్లు, చిట్టేల వెంగళరెడ్డి, కోటయ్య, రమణమ్మతో పాటు జనసేన నాయకులు ఉన్నారు. **త్రిపురాంతకం :** త్రిపురాంతకం పట్టణంలో టీడీపీ అధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు, బ్యాంకులు, దుకాణాలను మూసి వేయించారు. ఈ క్రమంలో నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శాంతియుతంగా బంద్ నిర్వహిస్తుంటే పోలీసులు అడ్డుకోవడం దారుణమని టిడిపి నాయకులు విమర్శించారు. **పుల్లలచెరువు :** పుల్లలచెరువులో టీడీపీ ఆధ్వర్యంలో బంద్ జరిగింది. ఈ బంద్‌ను పోలీసులు అడ్డుకున్నారు. పుల్లలచెరువు మండల అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనతో పాటు తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు వేముల నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. **పెద్దదోర్నాల :** పెద్దదోర్నాలలో బంద్ ప్రశాంతంగా జరిగింది. బంద్ నిర్వహిస్తున్న టిడిపి కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ర్యాలీలు చేయకూడదని ఎస్ఐ అంకమరావు చెప్పారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లిఖార్జునరెడ్డి, జడి లక్ష్మయ్య, చంటి, నాగెళ్ల సుబ్రమణ్యం, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. **తర్లుపాడు :** టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో సోమవారం ఇచ్చిన బంద్‌కు ఇచ్చిన పిలుపులో భాగంగా మండలంలోని దింతో తర్లుపాడు ప్రధాన వీధుల్లో ఉన్న అంగళ్లు, హోటళ్లు, స్వచ్ఛందంగా మూసి వేయడం జరిగింది. ముందుగానే టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శాంతియుతంగా గ్రామంలోని పురవీధులలో నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంచర్ల కాశయ్య, ఉడుముల చిన్నపరెడ్డి, పి.గోపీనాథ్‌చౌదరి, ఈర్ల వెంకటయ్య, గోసు వెంకటేశ్వర్లు, టిడిపి యూత్ అధ్యక్షుడు మేకల వెంకటనారాయణయాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గౌతగట్ల సుబ్బయ్య, ఈర్ల పెద్దకాశయ్య, గుర్రపుశాల నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనకనమిట్లలో రాస్తారోకో నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

టంగుటూరులో బంద్ పాక్షికం

టంగుటూరు : టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో సోమవారం ఇచ్చిన బంద్‌కు ఇచ్చిన పిలుపులో భాగంగా మండలంలోని కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి బంద్ చేయాలని మండల నాయకులకు సూచించినప్పటికీ టంగుటూరు మండల టిడిపి నాయకత్వ లోపంతో ఎక్కడా బంద్ ప్రభావం కనిపించలేదు. ఉదయం సమయంలో టంగుటూరుకు వచ్చే ఆర్టీసీ బస్సుల డిపో కేంద్రాలైన ఒంగోలు, కందుకూరు, కావలి డిపోల పరిధిలోని టిడిపి నాయకులు కొద్దిసేపు ఆర్టీసీ బస్సులను బయటకు రాకుండా నిలిపివేశారు. బంద్ చేసే పలువురు నాయకులని పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌లో ఉంచారు. మరికొందరు ముఖ్య నాయకులు తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మహిళా నాయకులు తోకల భారతి, మల్లవరపు శ్రీదేవి ప్రభుత్వ జూనియర్ కళాశాల, హైస్కూలు వద్దకు వెళ్లి మూయించాలని ప్రయత్నించినప్పటికీ పోలీసులు వెంటాడి మరీ వారిని కూడా బలవంతంగా జీపులో ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆదేశాలతో సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, టంగుటూరు ఎస్సై షేక్ ఖాదర్ బాషాలు మండల టిడిపి నాయకుల విడతల వారీ ఆందోళనను ముందుగానే గుర్తించి స్పెషల్ పార్టీ పోలీసులను సైతం రంగంలోకి దించి ప్రధాన సెంటర్లలో మొహరింప చేయడంతో టంగుటూరు టిడిపి ఆందోళనలకు చెక్ పెట్టినట్లయింది.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-సిఎస్.పురం

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఎంతో కాలంగా రైతుల భూ సమస్యలపై అర్జీలు ఇచ్చినప్పటికీ అవి నేటికీ పరిష్కారం కాలేదన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు భూముల ఆన్లైన్ తప్పులు సరిచేయడం కొత్త భూములకు పట్టాలివ్వడం వంటి సమస్యలపై అనేక సార్లు తహశీల్దార్ కార్యాలయంలో అర్జీలు ఇచ్చినప్పటికీ నేటికీ పరిష్కారం కాలేదని తెలిపారు. సిఎస్.పురం గ్రామానికి చెందిన సంగిశెట్టి సుబ్బయ్య తన పొలంలో కొంత భాగం వేరే వ్యక్తికి అమ్మగా కొన్న వ్యక్తి పేరు మీద తన మిగతా భూమి కూడా ఆన్లైన్ అయిందని, తన పొలం తన పేరు మీద చేయాలనీ నెల రోజులుగా తిరుగుతున్నా రెవెన్యూ అధికారులు, విఆర్ఓ స్పందించలేదని రైతు సుబ్బయ్య వినతిపత్రంలో తెలిపారు. నల్లమాడుగుల గ్రామానికి చెందిన యేసుదాసు భార్య చనిపోగా ఆమె పేరు మీద ఉన్న భూమిని తన పేరు మీద మార్చాలని అర్జీ పెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇలా చాలా మంది రైతులు సమస్యలు పరిష్కారం కాక కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ తహశీల్దార్ నాగుల్‌మీరాకు సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.తిరుపతిరెడ్డి, జవ్వాజి మోహన్, గండి తిరుమలయ్య, జయంపు బాలగురవయ్య, మంచే శ్రీను తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

అర్జీలపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

ఎస్‌పి వకుల్ జిందాల్



స్పందన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అర్జీలపై విచారణ జరిపి చట్టపరంగా బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆయన స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థికపరమైన అంశాలు, ఇతర సమస్యలతో మొత్తం 27 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ అన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి మహేష్, స్పందన సెల్ ఇన్‌స్పెక్టర్ వి మాలకొండయ్య పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు పరిశీలన

ప్రజాశక్తి- అర్ధవీడు

బొల్లుపల్లి గ్రామంలో ఈ క్రాప్ నమోదును ఎఓ మహమ్మద్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులు అందరూ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే పంట నమోదు అయి ఉండాలన్నారు. మండల పరిధిలోని అన్ని రైతుభరోసా కేంద్రాల్లో కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలో ఖాళీగా ఉన్న ఐదు వాలంటీర్ల పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ పి రత్నజ్యోతి సూచించారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని కందులూరులో 2 పోస్టులకు గాను ఓసి మహిళ, ఎస్సీ మహిళకు కేటాయించగా, కొణిజేడు గ్రామంలో 2 పోస్టులను బీసీ డి మహిళ, ఎస్సీ మహిళకు కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా టంగుటూరు 3వ సచివాలయం పరిధిలో ఒక పోస్టు బీసీ ఏకు రిజర్వ్ అయినట్లు తెలిపారు. ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ లోగా అర్హులైన అభ్యర్థులు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. 19వ తేదీన దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని, 20వ తేదీన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, ఈ నెల 21వ తేదీన వాలంటీర్ల నియామకం జరుగుతుందని ఎంపిడిఒ రత్నజ్యోతి పేర్కొన్నారు.

మిక్సీ అందజేస్తున్న డైరెక్టర్ వనజాక్షి

పాఠశాలకు మిక్సీ బహూకరణ

ప్రజాశక్తి-మార్కాపురం

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటోంది. ఆ సంస్థ సభ్యులు దేవిశెట్టి రమేష్, దుర్గాదంపతుల పుత్రిక దేవిశెట్టి లక్ష్మీ ప్రసన్న పుట్టినరోజు సందర్భంగా మార్కాపురంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలకు మిక్సీని సోమవారం అందజేయడం జరిగింది. పిల్లలందరికీ పలకలు, బలపాలు, బిస్కెట్లు, చాక్లెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా డైరెక్టర్ గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆటల పోటీలు

ప్రజాశక్తి-పిసిపల్లి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలు ఈ నెల 12, 13, 14వ తేదీల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు నిర్వహకులు సోమవారం తెలిపారు. అందులో అండర్ 11, అండర్ 14, అండర్ 17 విభాగాల్లో బాలబాలికలకు పోటీలు జరుగుతాయన్నారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థులను తప్పక తీసుకుని వచ్చి ఆటల పోటీల్లో భాగస్వాములను చేయాలని, పోటీల్లో పాల్గొనే విద్యార్థుల వివరాలు ఆన్లైన్ చేసి క్రీడాకారుల ఎంట్రీ ఫారం పలు పత్రాలు పూర్తిచేసి పంపించాలని కోరారు. 12వతేదీ కబడ్డీ, కోకో, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, 13వ తేదీన వాలీబాల్, త్రోబాల్, బ్యాడ్మింటన్, యోగా, 14వ తేదీన అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డేగ ఆంజనేయులు, ఎంఇఓలు ఆర్ శ్రీనివాసులు, సంజీవిలు వివరించారు. పూర్తి వివరాలకు పీసీపల్లి మండల కోఆర్డినేటర్ పూజల ప్రసాద్ ఫోన్ నెంబర్ 9490 855 253ను సంప్రదించాలని వారు కోరారు.

సిమెంటు బెంచీలను బహూకరిస్తున్న సొసైటీ సభ్యులు

ఆర్‌టిసి బస్టాండులో సిమెంటు బెంచీల ఏర్పాటు

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక ఎస్‌సివికె రీడింగ్ రూమ్ సొసైటీ ఆధ్వర్యంలో 4, సభ్యులు ఆకుల వెంకటేశ్వర్లు 2 కలిపి మొత్తం 6 సిమెంట్ బల్లాలను ప్రయాణికుల సౌకర్యార్థం మార్కాపురంలోని ఎపిఎస్ఆర్‌టిసి బస్టాండ్‌కు డిపో మేనేజర్ ఎఎస్ నరసింహులు సమక్షంలో సోమవారం బహుకరించారు. ఈ సందర్భంగా రీడింగ్ రూమ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఐ.బాల సుబ్బారావు, గుంటక సుబ్బారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శాసనాల వీరబ్రహ్మంలు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగానే ప్రయాణికులకు సౌకర్యంగా వుండేందుకు బస్టాండ్ ప్రాంగణంలో బల్లాలను సమకూర్చడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సేవా దక్పథంతో బల్లాలను బహుకరించిన రీడింగ్ రూమ్ సొసైటీ సభ్యులను ఆర్టీసి డిపో మేనేజర్ నరసింహులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి సీఐ కామేశ్వరి, రీడింగ్ రూమ్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎస్‌కె.షెక్షావలి, జాయింట్ సెక్రటరీ యం.మోహన్‌రెడ్డి, కోశాధికారి పి.మల్లికార్జునరావు, ఎగ్జిక్యూటివ్ మెంబెర్లు అర్కేజి నరసింహం, గుంటక వెంకటరెడ్డి, రీడింగ్ రూమ్ సొసైటీ సభ్యులు కంది కొండారెడ్డి, మేనేజర్ మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్య కోర్సులో మహిళల పాత్ర కీలకం

ప్రజాశక్తి-ముండ్లమూరు

మహిళలు స్వేచ్ఛగా జీవించాలన్న, గౌరవప్రదమైన జీవితం అనుభవించాలన్న నమ్మకంతో వ్యక్తిగత నైపుణ్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆర్థిక స్వతంత్రం కలిగి ఉండాలి అప్పుడే కుటుంబంలో మహిళలు గౌరవప్రదమైన జీవితాన్ని పొందుతారు, పిల్లలకు చక్కటి భవిష్యత్తును ఇవ్వగలుగుతారని రాష్ట్ర దళిత బహుజన రిసోర్స్ సెంటర్ మహిళా కో-ఆర్డినేటర్ ఎం హేమలత తెలియజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కో-ఆర్డినేటర్ గోపన పోయిన వెంకటరావు అధ్యక్షతన మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో జన శిక్షణ సంస్థ సౌజన్యంతో ఎస్సీ మహిళకు డ్రెస్ మేకింగ్ మూడు నెలల శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి కే సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందుటకు ఇలాంటి వత్తి నైపుణ్య శిక్షణాలు ఉపయోగకరంగా ఉంటాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అధికారి వి వెంకటరమణారెడ్డి, గ్రామ వాలంటీర్, ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

సమస్యలపై కౌన్సిల్ సభ్యుల నిలదీత

- మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజలు పడుతున్న ఇక్కట్లు
- కనిగిరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ల ఆవేదన
- సుమారు గంటపాటు ఆలస్యంగా ప్రారంభమైన కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు జరగవలసి ఉండగా 50 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో కౌన్సిల్ సమావేశ మందిరంలో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. కౌన్సిల్ సభ్యులకు కోసం అధికారులు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. 30 అంశాలతో కూడిన అజెండాను మున్సిపల్ సిబ్బంది చదివి వినిపించారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు కౌన్సిల్ సభ్యులు సమస్యలు పరిష్కారం కావడం లేదంటూ అసహనాన్ని వ్యక్తం చేశారు. కనిగిరి మున్సిపాలిటీలోని కార్యాలయంలో వివిధ భాగాల్లో పని చేస్తున్న సిబ్బంది ఏ విధమైన విధి నిర్వహణ పనులు చేస్తారో తమకే తెలియటంలేదని ప్రజలను తిప్పుకుంటూ కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారి విధివిధానాలను తెలియపరచాలని వైస్ చైర్మన్ పులి శాంతి కోరారు. ఆరు నెలలుగా శివనగర్ కాలనీలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయమన్న మున్సిపాలిటీలో పట్టించుకునే వారు కరువయ్యారని కౌన్సిలర్ వేల్పుల వెంకటేశ్వర్లు అసహనాన్ని వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశం మందిరంలో సమావేశం జరిగేటప్పుడు ఫ్యాన్లు కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితిలో మున్సిపాలిటీ ఉండటం ఏంటని, ఇలాంటి పరిస్థితి ఉన్నరావతం కాకుండా చూడాలని కో ఆప్షన్ సభ్యులు అబ్రహాంలింకన్ కోరారు. తమ వార్డులో బోరు మరమ్మతుకు గురైందని పైపులు కావాలని, దెబ్బతిన్న రోడ్డు ప్యాచ్ వర్క్ చేయాలని కోరిన పట్టించుకోవటం లేదని కౌన్సిలర్ పి దీప్తి ఆవేదన వ్యక్తం చేశారు. అజెండా తయారు చేసేటప్పుడు కనీసం కౌన్సిల్ సభ్యులకు తెలియ పరచాలని కౌన్సిలర్ శ్రీరామ సతీష్ కోరారు. అభివద్ధి అనేది ఒక వార్డుకే పరిమితం చేయకుండా అన్ని వార్డులలో చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏబీఎమ్ కాంపౌండ్ ప్రాంతంలో లో వోల్టేజ్ సమస్య, రోడ్డు సమస్య ఉందని పరిష్కరించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు కోరారు. బిల్లుల చెల్లింపులో కొత్త ప్రొసీజర్‌ను సిబ్బంది అందిపుచ్చుకోని మాట వాస్తవమేనని ఫలితంగా ఆలస్యం అవుతున్నాయని త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు కమిషనర్ డివిఎస్ నారాయణరావు తెలిపారు. ఒప్పందాలు కుదురుచుకున్న కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు రాకపోతే కౌన్సిల్ సభ్యులు ఎందుకు చేయరని నిలదీయాలని కమిషనర్ సూచించారు. మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం కొలువుదీరి రెండున్నర సంవత్సరం అయిందని కనిగిరి మున్సిపాలిటీని అభివద్ధి చేయడంలో పూర్తిస్థాయిలో కౌన్సిల్ సభ్యులు సహకారం అందించారని ఇదేవిధంగా కొనసాగాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ కోరారు. అవినీతికి తావు లేదు కాబట్టి కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదని, ఎవరైనా వచ్చేవారు ఉంటే కౌన్సిల్ సభ్యులు తీసుకురావచ్చని ఆయన తెలిపారు. రెండు నెలల్లో 50 లక్షలతో దొరువు అభివద్ధి పనులు పూర్తి అవుతాయన్నారు. మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, ఇది సంతోషకరమని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. కనిగిరి ప్రభుత్వ వైద్యశాల 50 పడకల నుంచి 100 పడకల వైద్యశాలగా త్వరలో మారనుందని తెలిపారు. బొడిచావుడి నుంచి ఆమన్ టీ స్టాల్ వరకు ఉన్న రోడ్డు ఆక్రమణ కారణంగా ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఆక్రమణలు తొలగింపుకు చర్యలు చేపట్టాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సమస్యపై ప్రశ్నిస్తున్న కౌన్సిలర్ వేల్పుల వెంకటేశ్వరు

చట్టానికి ఎవరూ అతీతులు కాదు : మోపిదేవి

విలేకర్లతో మాట్లాడుతున్న మోపిదేవి వెంకటరమణరావు

ప్రజాశక్తి -రేపల్లె

అవినీతి, అక్రమాలతో టిడిపి కౌంట్ డౌన్ ప్రారంభమైందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. స్థానిక తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చట్టానికి ఎవరు అతీతులు కాదని అన్నారు. చంద్రబాబు తన జైలు జీవితాన్ని ఊహించలేదని అన్నారు. వ్యవస్థను తనకు అనుకూలంగా మార్చుకుని కనపడని అవినీతికి పాల్పడ్డారని చెప్పారు. అభివృద్ధికి సంబంధించిన విషయాలలో ముందు చూపుతో వ్యవహరించే చంద్రబాబు, అవినీతి అక్రమాల పట్ల ముందు చూపుతో వ్యవహరించకపోవడం విచారకరమన్నారు. చంద్రబాబు అరెస్టును అప్రజాస్వామికమని ప్రతిపక్షాలు ఘోషించటం దుర్మార్గమన్నారు. చంద్రబాబుకు మద్దతు తెలపడం అవినీతిని ప్రోత్సహించడమేనని అన్నారు. గతంలో తనను, సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఏ తప్పు చేయకపోయినా అప్పట్లో సోనియా గాంధీ, చిదంబరంను ప్రసన్నం చేసుకొని అన్యాయంగా కేసులలో ఇరికించారని గుర్తు చేశారు. మాట్లాడితే జైలు పక్షులని ఎద్దేవ చేస్తున్న టిడిపి నాయకులు ఇప్పుడు ఎవరు జైలు పక్షులయ్యారో తెలుసుకోవాలన్నారు. సిఎంను సైకో జగన్ అని పిలుస్తూ అపహాస్యం చేస్తున్న లోకేష్, అచ్చెన్నాయుడు త్వరలో జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. జాతీయ స్థాయిలో రాజకీయాలను భ్రష్టు పట్టించిన ఏకైక వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. రెండు ఎకరాల పొలంతో రాజకీయ జీవితం ప్రారంభించన చంద్రబాబు ఈరోజు రూ.వేల కోట్లు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. పోలవరం, పట్టిసీమ, రాజధాని ప్రాంతాలను బంగారు బాతు గుడ్డులా మార్చుకుని అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. నమ్మిన వారిని నట్టేట ముంచే స్వభావం చంద్రబాబుదన్నారు. ఎవరైనా తప్పును తప్పుగా ఒప్పుకోవాలని అన్నారు. కానీ తప్పులను వెనకేసుకు రాకూడదని అన్నారు. ప్రతి ఒక్కరికి ఒక రోజు వస్తుందన్నారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి మసలుకోవాలని అన్నారు.

ఎబిఆర్ డిగ్రీ కాలేజీని సందర్శించిన నాక్ కమిటీ

ప్రజాశక్తి - రేపల్లె : డిగ్రీ కళాశాలలకు గ్రేడ్‌ను ప్రతిపాదించే జాతీయ మదింపు, గుర్తింపు సంస్థ (ఎన్ఎఎసి) తరపున ముగ్గురు కమిటీ సభ్యులు ఏబిఆర్ డిగ్రీ కళాశాలను సోమవారం సందర్శించారు. వారిని ప్రిన్సిపల్ టిసి రవిచంద్ర కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఎ కోటేశ్వరరావు, ఐక్యూ ఏసి కోర్డినేటర్ ఎం నరసయ్య సాదరంగా ఆహ్వానించారు. విధ్యార్థుల నమోదు వివరాలు, కోర్సులు, సౌకార్యాలు తదితర అంశాలను పిపిటి ప్రెసెంటేషన్ ద్వారా నాక్ కమిటీ సభ్యులకు ప్రిన్సిపాల్ వివరించారు. విధ్యార్థుల తల్లితండ్రులు, కళాశాల పూర్వ విధ్యార్థులతో కళాశాల అభివృద్ధి గురించి చర్చించారు. కళాశాల విధ్యార్థినీ, విధ్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు సభ్యులను అలరించారు. మంగళవారం కూడా నాక్ సభ్యుల పరిశీలన ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఈపూరుపాలెంలో కార్మికుల ధర్నా

పంచాయతీకార్మికుల ధర్నా

ప్రజశక్తి - చీరాల : పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలని సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు డిమాండ్ చేశారు. మండలంలోని ఈపురుపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మూడు సంవత్సరాల నుంచి ఈపూరుపాలెం పంచాయతీలో వేతనాలు పెంచలేదని అన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకుని వేతనం పెంచాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ ఎండా, వానకు, పండగ సెలవు లేకుండా పనిచేస్తున్నారని అన్నారు. కరోనా కాలంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కార్మికులు పనిచేశారన్నారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.13వేలు కూడా ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. కార్మికుల విషయంలో కోర్టు తీర్పులు అమలు చేయాలని కోరారు. వేతనాలు పెంచకపోతే ఈనెల 18 నుంచి కార్మికులు సమ్మెలోకి వెళతారని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ యూనియన్ కన్వీనర్ ఇండ్ల చెంచయ్య, గడ్డం ప్రసాద్, తన్నీరు సీత, ఎ నవీన్, పి మూర్తీ, అంజయ్య పాల్గొన్నారు.

సేవలకు గుర్తింపు పొందడం అభినందనీయం

యన్నం సురేష్‌ను సన్మానిస్తున్న యువకులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గ్రేస్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళుతున్న ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి యన్నం సురేష్‌కు స్టార్ గోల్డెన్ అవార్డు రావడం అభినందనీయమని ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెంరాజ్ అన్నారు. స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో సురేష్‌ను యువకులు ఘనంగా సత్కరించారు. సభలో గ్రేస్ ఫౌండేషన్ అధినేత షాలెంరాజు మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలో కుల, మతాలు, పార్టీలకతీతంగా ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు చేరవేటంలో సురేష్ కృషి ఎనలేనిదని అన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలతో మరెన్నో అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. అవార్డు గ్రహీత సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఫౌండేషన్ ఇచ్చే ప్రతి పిలుపును తప్పకుండా ప్రజలకు అందచేయటంలో ముందుంటానని అన్నారు. అవార్డు రావడం తనకు మరింత బాధ్యతలు పెంచిందన్నారు. షాలెంరాజ్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తోడుగా వేమూరు నియోజకవర్గంలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు మరింత మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాది దోవ రమేష్ రాంజీ, కంభం సురేష్, అనిల్, సీతయ్య, నాని ఉన్నారు.

ప్రజలకు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేదిలేదు

బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్

బస్టాండు ఆవరణలో పరిశీలిస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి - చీరాల

పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార సముదాయాలను బలవంతంగా మూయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. ఆయన సోమవారం చీరాల పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్ల వద్ద బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించినారు. అక్కడ బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. సాధారణ జన జీవనం, రాకపోకలకు అసౌ కర్యం కల్గకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసులు నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశిం చారు. జిల్లా వ్యాప్తంగా ఏపీ పోలీసు 30 యాక్టు అమలులో ఉందన్నారు. జిల్లాలో ఎక్కడా నిరసనలకు, ధర్నాలకు అనుమతి లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 800 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఎస్‌బి ఇన్స్పెక్టర్ ఎ శ్రీనివాస్, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ యు శ్రీనివాసులు, చీరాల టూ టౌన్ ఇన్స్పెక్టర్ జి సోమశేఖర్ ఉన్నారు.

విద్యార్థికి తప్పిన పెను ప్రమాదం

పిట్టగోడ స్లాబు ఊడి పడి విద్యార్థికి తలకు గాయాలు

గాయపడి చికిత్స పొందుతున్న బాలుడు

ప్రజాశక్తి - చీరాల

ఆర్టీసీ బస్టాండ్లో సోమవారం పెను ప్రమాదం తప్పింది. కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామానికి చెందిన బిళ్ల మున్నా తన కుటుంబ సభ్యులు బాపట్ల మండలం పూండ్ల గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి కారంచేడు వెళ్లేందుకు చీరాల బస్టాండుకు వచ్చారు. కుంకలమర్రు గ్రామానికి వెళ్లేందుకు బస్సును ఎక్కబోతున్నారు. అదే సమయంలో పిట్టగోడ స్లాబు పెచ్చులు ఊడి బస్సుపై పడి పెద్ద శబ్దాలతో అక్కడి నుంచి బస్సు ఎక్కబోతున్న మున్నా అనే బాలుని తలపై పడ్డాయి. దీంతో బస్సు ఎక్కే ప్రయాణికులు ఒక్కసారిగా బయాందోళన చెంది పరుగులు తీశారు. తీవ్రగాయాలైన మున్నాను కుటుంబ సభ్యులు చీరాల ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మున్నాకు వైద్య సిబ్బంది చికిత్స చేశారు. తలకు ఆరు కుట్లు వరకు పడినట్లు సిబ్బంది తెలిపారు. కొన్నిరోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు స్లాబు పెచ్చులు రాలి పడుతున్నా ఆర్టీసీ అధికారులు పట్టించుకోవటం లేదని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఆర్టీసీ డీఎం జె శ్యామల ఆసుపత్రికి వచ్చి బాలుడిని పరామర్శించారు.

మహిళలు కొవ్వొత్తులతో ప్రదర్శన

ప్రజాశక్తి - కారంచేడు : చంద్రబాబుపై అక్రమంగా కేసులు పెట్టి రిమాండుకు పంపడాన్ని నిరశిస్తూ గ్రామంలో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం టిడిపి సీనియర్ నాయకుడు యార్లగడ్డ అక్కయ్య చౌదరి ఆధ్వర్యంలో మహిళలు కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

మహిళల కొవ్వొత్తుల ప్రదర్శన

గుండె జబ్బులకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

150 మందికి గుండె పరీక్షలు

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విజయవాడ హెల్ప్ హాస్పిటల్ సహకారంతో గుండె వైద్య నిపుణుల బృందం సోమవారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరానికి 150మంది హాజరయ్యారు. వీరికి గుండె పరీక్షలు నిర్వహించారు. వారిలో 15మందిని అదనపు పరీక్షల నిమిత్తం విజయవాడలోని హెల్ప్ హాస్పిటల్ కు రిఫర్ చేసినట్లు రోటరీ క్లబ్ క్యాంపు కన్వీనర్ చిలుకూరి వీరరాఘవయ్య తెలిపారు. ఖరీదైన గుండె స్కానింగ్ పరీక్షలు, ఈసీజీ, 2డి, ఈసి హెచ్ఓ పరీక్షలు ఉచితంగా చేశారు. కార్యక్రమంలో డాక్టర్స్ జ్వాలా సాయి, పి ఆర్ఓ సతీష్, రోటరీ సభ్యులు జగదీశ్వరరావు, గుర్రం ఆంజనేయులు, పోతిన ప్రసాద్ పాల్గొన్నారు.

అధికారులు స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్లు

అక్రమ రవాణా చేస్తే చర్యలు : సిఐ

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

ఇసుక అక్రమ రవాణా, విక్రయాలు, త్రవ్వకాల చేస్తే చర్యలు తప్పవని బాపట్ల సెబ్ సీఐ సుంకర శ్రీనివాసులు హెచ్చరించారు. మండలంలోని దరివాద కొత్తపాలెంలో సోమవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఒక్కొక ట్రాక్టర్‌కు రూ.10వేల చొప్పున రెండు ట్రాక్టర్లకు రూ.20వేలు జరిమానా విధించామని తెలిపారు. వాహనాలను స్టేషన్‌కు తరలించామని తెలిపారు.

సెమినార్‌లో మాట్లాడుతున్న కెవిపిఎస్ ఎల్ జయరాజు

సనాతనానికి చోటులేదు

ప్రజాశక్తి - చీరాల

ఆధునిక భారత దేశంలో సనాతన ధర్మానికి చోటే లేదని ప్రజా వేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం అన్నారు. స్థానిక అంబెడ్కర్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో 'సనాతన ధర్మం నేడు అవసరమా' అనే అంశంపై జరిగిన చర్చ వేదికలో ఆయన మాట్లాడారు. ప్రజా సంఘాలు, అంబేద్కర్ వాదులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు ఎందరో మేధావులు సమాజంలో జరుగుతున్న అకృత్యాలపై పోరాటాలు చేసి చట్టాల రూపంలో సమానత్వాన్ని సాధించుకుంటే నేడు కొందరు మూర్ఖులు కలసి దేశాన్ని అందయుగానికి తీసుకెళుతున్నారని అన్నారు. ప్రజల మధ్య అగాధం సృష్టించే సనాతన ధర్మం నేటి ప్రజలకు అవసరమా అని ప్రశ్నించారు. మణిపూర్ ఘటనలో మహిళలను వివస్త్రాలను చేస్తే మాట్లాడని మేధావులు ప్రశ్నించిన గొంతుకను తీసుకొస్తే రూ.10కోట్లు ఇస్తామని ప్రకటించడం హేయమైన చర్యని అన్నారు. కార్యక్రమంలో నూకతోటి బాబురావు, కెవిపిఎస్ అధ్యక్షులు లింగం జయరాజు, సిపిఎం నాయకులు నలతోటి బాబురావు, ఎస్‌జె చిరంజీవి, దుడ్డు విజయసుందర్, ఎన్ మోహన్ కుమార్ ధర్మ, డిహెచ్‌పిఎస్ నాయకులు జోసెఫ్, గుమ్మడి ఏసోబు పాల్గొన్నారు.

జీవన ఎరువుల వినియోగంపై అవగాహన

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని తలకొండపాడులో వరి సాగు, చినఒరిమడుగులో మిరప పంట సాగు చేసిన రైతులకు జీవన ఎరువుల వినియోగంపై జిల్లా వనరుల కేంద్రం అధికారులు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం ఎఒలు వి వెంకట శేషమ్మ, ఎ శైలజారాణి మాట్లాడుతూ జీవన ఎరువులు, పశువుల ఎరువులు కలిపి వినియోగించడం వల్ల రసాయన ఎరువులు వాడకం తగ్గించి ఖర్చులు తగ్గించుకోవచ్చునని తెలిపారు. పిఎస్‌బి ఎరువులను తలకొండపాడులో పది మంది రైతులకు ఉచితంగా అందజేశారు. చినఒరిమడుగులో విఐఎం జీవన ఎరువులను పది మంది రైతులకు అందజేశారు. అనంతరం చింతగుంపల్లి రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు బెట్ట పరిస్థితుల్లో పండ్ల తోటలు తట్టుకొనేందుకు అవసరమైన పోషకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విఎఎలు ఎన్ మనోజ్, పి కళ్యాణ్, ఎం విజయ్, ఎస్‌కె నాయబ్‌రసూల్, డి రామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

13న విద్యార్థులకు ఆటల పోటీలు

సిఎస్ పురంరూరల్ : మండల స్థాయి క్రీడాకారులను ఎంపిక చేసేందుకు ఎపి గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13న వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ గేమ్స్ ఛైర్మన్ మందా కుమారి, మండల కో-ఆర్డినేటర్ షేక్ నాయబ్ రసూల్ సోమవారం తెలిపారు. మండల పరిధిలోని నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, షటిల్, వాలీబాల్, టెన్నికాయిట్, యోగ, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. అండర్-14, అండర్-17 విభాగాలలో ఈ పోటీలు నిర్వహించనునట్లు తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని పాఠశాలల్లోని బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొన వచ్చునని తెలిపారు.

పార్టీ గెలుపు కోసం..

అందరూ సమిష్టిగా పని చేయండి

దక్షిణ కోస్తా వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి


విజయ సాయిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బూచేపల్లి

ప్రజాశక్తి-ఒంగోలు

వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ సమష్టిగా పని చేయాలని వైసిపి దక్షిణ కోస్తా జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి తెలిపారు. వైసిపి నాయకులతో సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. అందులో భాగంగా ఒంగోలులో పార్టీ నాయకులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై విస్తత ప్రచారం, పార్టీ నియోజకవర్గ స్థాయి వ్యవహారాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లా డుతూ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు అవుతున్నట్లు తెలిపారు. జిల్లాలో పార్టీ బలంగానే ఉందన్నారు. జిల్లాలోని కొండపి నియోజక వర్గంతో సహా అన్ని నియోజకవర్గాలలో పార్టీ జెండా ఎగుర వేయాలని సూచించారు. ఇప్పట్లో టిడిపి కోలుకోనే పరిస్థితి లేదన్నారు. 2024 ఎన్నికల్లో వైసిపి మళ్లీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. నియోజకవర్గాలలో ద్వితీయ, తతీయ స్థాయి నాయకులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలను అందించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలు, నియోజక వర్గాల ఇన్‌ఛార్జిలపై ఉందన్నారు. వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గహాసారథులు ఈ మూడు వ్యవస్థలను సమన్వయం చేసు కుంటూ అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకుర్చాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని ఆయన స్పష్టం చేశారు.. ముఖ్యమంత్రి అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నట్లు తెలిపారు. రాజ కీయంగా పదవులను కల్పిస్తున్నట్లు తెలిపారు. దొంగ ఓటర్ల విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. నియోజక వర్గ స్థాయిలో ఏదైన సమస్య ఉంటే తన దష్టికి తీసుకు రావాలన్నారు. తన స్థాయిలో పరిష్కారానికి కషి చేస్తానని లేని పక్షంలో ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్తానని చెప్పారు. పార్టీ గెలుపు కోసం పలు అంశాలపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. మాజీ మంత్రి, ఒంగోలు బాలినేని శ్రీనివాసరెడ్డి, పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన యాదవ్, దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డి తదితరులు విజయసాయిరెడ్డితో సమావేశం అయ్యారు.

అంటువ్యాధులు ప్రబల కుండా

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి

బాపట్ల కలెక్టర్ రంజిత్ బాషా

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అంటు వ్యాధులు ప్రబల కుండా అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని స్పందన హాలులో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో పారిశుధ్య పనులను వెంటనే ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించి ప్రతి రోజు నివేదికలు ఇవ్వాలన్నారు. ప్రతి రోజూ మురుగునీటి కాలువలు శుభ్రం చేయాలన్నారు. తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాలన్నారు. పారిశుధ్య పనులపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతి బుధవారం, శుక్రవారం పారిశుధ్య పనులను సందర్శిం చాలన్నారు. స్పందన అర్జీలు రీ ఓపెన్ కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. స్పందన రీ ఓపెన్ అర్జీలు పంచాయతీ, విద్యుత్ శాఖల్లో ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. జగనన్నకు చెబుదాం అర్జీలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎవిఎస్ఎన్. మూర్తి ,సిపిఒ భరత్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, పశుసంవర్ధక శాఖ జేడీ హనుమంతరావు, వ్యవసాయ శాఖ జేడీ అబ్దుల్ సత్తార్, మత్స్య శాఖ జేడీ సురేష్,డిఎస్ఒ విలియమ్స్, డిఎం శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పి రాక్స్ పరిశ్రమ ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తదితరులు

ఎస్‌పి రాక్స్ పరిశ్రమ ప్రారంభం

ప్రజాశక్తి - చీమకుర్తి

చీమకుర్తిలో శిద్దా సూర్యప్రకాశరావు ఏర్పాటు చేసుకున్న ఎస్‌పి రాక్స్ పరిశ్రమను మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు, టిటిడి బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్, శతి దంపతులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భం శిద్దా రాఘవరావు దంపతులు,శిద్దా సుధీర్ కుమార్ దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం శిద్దా సూర్య ప్రకాశరావు దంపతులకు అభినందనలు తెలిపి నూతన వస్త్రాలు బహూకరించారు. ఎస్‌పి రాక్స్ పరిశ్రమ దినదినావద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయండి

కలెక్టర్ దినేష్ కుమార్

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు కలెక్టరేట్‌లోని స్పందన హాలులో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. వివిధ సమస్యలపై 136 మంది అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని కచ్చితంగా పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని చెప్పారు. పిటిషన్లు రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. ప్రజలు సంతప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. సమస్యను పరిష్కరించల ేకపోతే అందుకు కారణాలను అర్జీదారులకు వివరించాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కె. శ్రీనివాసులు, డిఆర్ఒ ఆర్. శ్రీలత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సర్పంచి ఆమరణ నిరాహార దీక్ష

ఆమరణ దీక్ష చేపట్టిన సర్పంచి

ప్రజాశక్తి-బాపట్ల

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడాన్ని నిరసిస్తూ కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం సర్పంచి మాడా సుబ్రహ్మణ్యం సోమవారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. టిడిపి సీనియర్ నాయకుడు దొప్పలపూడి అప్పారావు, సుబ్రహ్మణ్యంకు పూలమాల వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైఎస్. వివేకా హత్య కేసును తప్పుదోవ పట్టిస్తూ నిందితులను కాపాడుకుంటూ వస్తున్న ప్రభుత్వం చంద్రబాబు నాయుడును అర్ధరాత్రి అరెస్టు చేసి రాక్షస ఆనందం పొందుతోందని విమర్శించారు. ఈ విషయాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రానున్న రోజుల్లో జగన్మోహన్ రెడ్డికి వారే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. దీక్షా శిబిరంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.